## అధ్యాయము 31

# యాకోబు మరియు అయన కుటుంబము లాబాను నుండి విడిపోవుట

తన మామకు చేసిన సేవ నిమిత్తం యాకోబు హారానులో మరొక ఆరు సంవత్సరాలు గడిపిన తరువాత (31:41), తీవ్రమైన వివాదం ఒకటి తలెత్తింది. లాబాను జంతువుల యొక్క కుదింపు మరియు బలహీనతతో పోల్చితే విస్తారమైన వృద్ధి మరియు బలముతో కూడిన యాకోబు మందలు కుటుంబములో ఒక ప్రమాదకరమైన పరిస్థితిని తీసుకుచ్చాయి.

## ప్రయాణమును గూర్చి యాకోబు దేవుని నుండి పొందిన ఆజ్ఞ (31:1-16)

**[1]లాబాను కుమారులు – మన తండ్రికి కలిగినది యావత్తును యాకోబు
తీసికొని, మన తండ్రికి కలిగిన దానివలన ఈ యావదాస్తి సంపాదించెనని
చెప్పుకొనిన మాటలు యాకోబు వినెను. [2]మరియు అతడు లాబాను ముఖము
చూచినప్పుడు అది నిన్న మొన్న ఉండినట్లు అతనియెడల ఉండలేదు. [3]అప్పుడు
యెహోవా – నీ పితరుల దేశమునకు నీ బంధువుల యొద్దకు తిరిగి వెళ్లుము; నేను
నీకు తోడై యుండెదనని యాకోబుతో చెప్పగా [4]యాకోబు పొలములో తన
మందయొద్దకు రాహేలును లేయాను పిలువనంపి వారితో యిట్లనెను. [5]–మీ తండ్రి
కటాక్షము నిన్న మొన్న నామీద ఉండినట్లు ఇప్పుడు నామీద నుండలేదని నాకు
కనబడుచున్నది; అయితే నా తండ్రియొక్క దేవుడు నాకు తోడై యున్నాడు; [6]మీ
తండ్రికి నా యావచ్ఛక్తితో కొలువు చేసితినని మీకు తెలిసే యున్నది. [7]మీ తండ్రి
నన్ను మోసపుచ్చి పది మార్లు నా జీతము మార్చెను; అయినను దేవుడు అతని**

**నాకు హానిచేయ నియ్యలేదు. 8అతడు–పొడలు గలవి నీ జీతమగునని
చెప్పినయెడల అప్పుడు మందలన్నియు పొడలుగల పిల్లలనీనెను. చారలు గలవి
నీ జీతమగునని చెప్పినయెడల అప్పుడు మందలన్నియు చారలుగల
పిల్లలనీనెను. 9అట్లు దేవుడు మీ తండ్రి పశువులను తీసి నాకిచ్చెను. 10మందలు
చూలుకట్టు కాలమున నేను స్వప్నమందు కన్నులెత్తి చూడగా గొఱ్ఱెలను దాటు
పొట్టేళ్లు చారలైనను పొడలైనను మచ్చలైనను గలవైయుండెను. 11మరియు ఆ
స్వప్నమందు దేవుని దూత–యాకోబూ అని నన్ను పిలువగా–చిత్తము ప్రభువా
అని చెప్పితిని. 12అప్పుడు ఆయన–నీ కన్నులెత్తి చూడుము; గొఱ్ఱెలను
దాటుచున్న పొట్టేళ్లన్నియు చారలైనను పొడలైనను మచ్చలైనను గలవి;
ఏలయనగా లాబాను నీకు చేయుచున్నది యావత్తును చూచితిని. 13నీ వెక్కడ
స్తంభముమీద నూనె పోసితివో, యెక్కడ నాకు మ్రొక్కుబడి చేసితివో ఆ బేతేలు
దేవుడను నేనే. ఇప్పుడు నీవు లేచి యీ దేశములో నుండి బయలుదేరి నీవు
పుట్టిన దేశమునకు తిరిగి వెళ్లుమని నాతో చెప్పెననెను. 14అందుకు రాహేలును
లేయాయు–యింక మా తండ్రి యింట మాకు పాలు పంపు లెక్కడివి? అతడు
మమ్మును అన్యులుగా చూచుటలేదా? 15అతడు మమ్మును అమ్మివేసి, మాకు
రావలసిన ద్రవ్యమును బొత్తిగా తినివేసెను. 16దేవుడు మా తండ్రి యొద్దనుండి
తీసివేసిన ధనమంతయు మాదియు మా పిల్లలదియునైయున్నది గదా? కాబట్టి
దేవుడు నీతో చెప్పినట్లెల్ల చేయుమని అతనికుత్తరమియ్యగా**

**వచనము 1.** తన బావ-బావమరుదులు తన విజయాన్ని బట్టి కోపము తెచ్చుకొని యాకోబు తన **యావదాస్తిని** నిర్మించుకొనుటకు వారి **తండ్రికి కలిగినది యావత్తు తీసికొనెనని** అనుకుంటూ ఉన్నారు (30:35 చూడండి) అని **యాకోబు విన్నాడు.** తన కొరకు కేవలం కొంత స్వాస్థ్యము మాత్రమే మిగిలి ఉన్నదని **లాబాను కుమారులు** అనుకున్నారు. యాకోబు క్రితం ఏశావు యొక్క జ్యేష్ఠత్వాన్ని సంపాదించాడు (25:29-34); ఇప్పుడైతే తన బావ-బావమరుదుల యొక్క స్వాస్థ్యములో పేర్కొనదగిన భాగాన్ని పొందుకున్నాడు.

**వచనము 2.** దీనికి తోడు, **లాబాను ముఖము** [వైఖరి] **మారెను** [అని] **యాకోబు చూచాడు.** ఇక్కడ "వైఖరి" ([illegible], *paneh*) అనే పదమునకు ఖచ్చిత అనువాదము "ముఖము"; KJV అనువాదంలో అయితే "ముఖకాంతి" అని ఉంది. తన అల్లుడి యొక్క సంపద వృద్ధి చెందుట లాబాను చూచిన కొలదీ తన పట్ల లాబాను ప్రతికూల వైఖరిని పెంపొందించుకున్నాడని ఇతర సూచకములతోబాటు లాబాను యొక్క ముఖము బయలుపరుస్తుంది. ఆయన నిరోధించాలనుకున్న ప్రతిఫలం ఇదే గనుక యాకోబు పట్ల లాబాను యొక్క గుణము ఇదివరకు ఉన్నట్లుగా **అంత స్నేహభావంగా లేదు.**

**వచనము 3.** కాబట్టి, **నీ పితరుల** [అబ్రాహాము మరియు ఇస్సాకు] **దేశమునకు నీ బంధువుల యొద్దకు తిరిగి వెళ్లుము** అని **యెహోవా యాకోబుతో**

**అన్నాడు. నేను నీకు తోడైయుండెదను**[1] అని ఉద్ఘాటిస్తూ యాకోబుకు పునఃనిశ్చయత కలుగజేశాడు. బేతేలు వద్ద ఆయన చేసిన వాగ్దానమును మరలా పునరావృతం చేశాడు: "ఇదిగో నేను నీకు తోడై యుండి, నీవు వెళ్లు ప్రతి స్థలమందు నిన్ను కాపాడెదను" (28:15).

**వచనము 4.** అప్పుడు **యాకోబు పొలములో తన మంద యొద్దకు రాహేలు మరియు లేయాను పిలువనంపాడు.** ఈ కుటుంబ సమావేశంలో పాలు పొందుటకు తన ఉపపత్నులను గాని లేదా ఆయన సంపాదించుకున్న దాసీదాసులనుగాని (30:43) ఆయన ఆహ్వానించలేదు. సంపూర్ణమైన ఏకాంతము అవసరము అని ఆయన స్పష్టంగా తలంచాడు, మరియు తన తండ్రికి వ్యతిరేకంగా రాహేలు మరియు లేయాలు తనతో ఏకీభవిస్తారని భావించాడు. లాబాను ఎంతటి పిరికిపందో ఆయనకు తెలుసుగనుక, ఆయన బృందంలో ఎవరైనా లాబానుకు గూఢచారిగా పని చేస్తారేమో అని ఆయన భయపడి కూడా ఉండి ఉంటాడు.

**వచనము 5.** ఈ చర్చాసమయంలో, తన **తండ్రి కటాక్షము** ("ముఖము") మునుపటి వలె ఉన్నట్లు **తనపై లేదని** యాకోబు తన భార్యలతో చెప్పాడు; కాని [తన] **తండ్రి యొక్క దేవుడు** ఆయనతో ఉండి ఆయనను ఆశీర్వదిస్తున్నాడని మాత్రం నిశ్చయపరచాడు. లాబాను ఎటువంటి వాడో ఎరిగినవాడు గనుక, వెళ్లిపోవుటను గూర్చిన తన ప్రణాళికను తన మామ తెలుసుకుంటాడేమో అని యాకోబు భయపడటం సబబుగానే ఉంది. వారు విడచి వెళ్తున్నారని లాబానుకు తెలియవస్తే, వారిని ఆపుటకు-అవసరమైతే బలాత్కారముతోనైనా సరే—ఆయన ప్రయత్నిస్తాడు.

**వచనములు 6, 7.** తమ తండ్రికి ఆయన చేసిన విశ్వసనీయమైన సేవను యాకోబు తన ఇద్దరు భార్యలకు ఈ విధంగా గుర్తుచేస్తున్నాడు: **మీ తండ్రికి నా యావచ్ఛక్తితో కొలువు చేసితినని మీకు తెలిసే యున్నది. మీ తండ్రి నన్ను మోసపుచ్చి పది మార్లు నా జీతము మార్చెను.** "పది" అనే పదము ఇక్కడ ఉపమానవిశిష్టమైన విధానంలో ప్రయోగించబడింది. తన తండ్రి తన వాగ్దానములను బట్టి వెనుకడుగు వేసి అనేక సార్లు ఆయనతో మోసముగా ప్రవర్తించాడు అని దీని అర్థము. ఇతర అనువాదములలో అయితే "మరలా మరలా" (NJPSV) మరియు "సమయము వెంబడి సమయము" (CEV) అని ప్రయోగించబడింది. సమయస్ఫూర్తితో, లాబాను యొక్క మోసమును గూర్చి పితరుడు వివాహ సమయంలో ప్రస్తావించలేదు; ఆ సమయము అనునది రాహేలు మరియు లేయాల మధ్య పోటీ నెలకొన్న సమయము అని ఆయనకు తెలుసు, ఇప్పుడైతే కనాను వెళ్లుటకు నిర్ణయించే క్రమంలో వీరిద్దరి మద్దతు ఆయనకు అత్యవసరమై ఉన్నది. కాని, యాకోబు ఈ విషయం మాత్రం చెప్పాడు, వారి తండ్రి తనపట్ల విపరీత వైఖరి చూపినను, **అయినను దేవుడు అతని నాకు హానిచేయ నియ్యలేదు.**

**వచనము 8.** గత ఆరు సంవత్సరాలలో మందకు ఏమి జరిగినదో వివరముగా

చెప్పకుండా, వారి తండ్రి యొక్క మోసమును దేవుడు ఎలా తిరగబెట్టాడో క్లుప్తంగా చెప్పాడు: తన **జీతముగా** లాబాను **పొడలు గల** మందలను వాగ్దానము చేస్తే, **మంద పొడలుగల అతడు–పొడలు గలవి నీ జీతమగునని చెప్పినయెడల అప్పుడు మందలన్నియు పొడలుగల పిల్లలనీనెను. చారలు గలవి నీ జీతమగునని చెప్పినయెడల అప్పుడు మందలన్నియు చారలుగల పిల్లలనీనెను** పిల్లలనే ఈనెను. **చారలు గలవి నీ జీతమగునని** లాబాను చెప్పినయెడల, **మందలన్నియు చారలుగల** పిల్లలనీనెను.

**వచనము 9.** తన తండ్రి యొక్క సంపద యావత్తును యాకోబు తీసుకున్నాడు అని చెప్పిన లాబాను కుమారుల ఫిర్యాదుకు (31:1) భిన్నంగా, ఇక్కడ పితరుడు యెహోవాకు సమస్త గౌరవాన్ని ఇచ్చాడు. తన భార్యలతో **దేవుడు మీ తండ్రి పశువులను తీసి నాకిచ్చెను** అని అంటున్నాడు. ఆయన ఆర్జించిన వస్తు సంపద తన సొంత యుక్తిని బట్టో లేక జ్ఞానమును బట్టో (30:37-43) కాక, దేవుని యొక్క ఏర్పాటును బట్టే కలిగినది.

**వచనములు 10–13.** హారానును విడచి వెళ్లుటకు యాకోబు చేసిన ప్రణాళికను గూర్చిన బలమైన వాదము తన మాటల చివరిలో ప్రస్తావిస్తూ అంటాడు, **స్వప్నమందు దేవుని దూత** తనకు ప్రత్యక్షమైంది అని (31:11a). ఈ సంఘటన **మందలు చూలుకట్టు కాలమున** (31:10a) జరిగినట్లుగా, అంటే అది శరదృతువు సమయములో జరిగినదిగా ఉండవచ్చు. గొఱ్ఱెలు మరియు మేకలు సాధారణంగా బొచ్చు కత్తిరింపబడిన తరువాత (31:19) ఐదునెలల గర్భధారణ కాలం ముగిశాక వసంత ఋతువులో జన్మనిస్తాయి. దైవిక ఆదేశములపై స్పందించుటకు యాకోబు బహుశా ఐదు నెలలు ఆగి ఉంటాడు. ఎందుకంటే, ఆ కాపరి సంవత్సరమునకు లాబానుతో తనకున్న ఒప్పందాన్ని ముగించబోతున్నాడు గనుక.

యాకోబు స్వప్నంలో ఆయన **చూడగా గొఱ్ఱెలను దాటు పొట్టేళ్లు చారలైనను పొడలైనను మచ్చలైనను గలవైయుండెను** (31:10b). దూత ఆయనతో మాట్లాడుతూ అంటుంది, **యాకోబూ** అని, మరియు పితరుడు స్పందిస్తూ అన్నాడు, **చిత్తము ప్రభువా** (31:11b). తన **కన్నులను ఎత్తి గొఱ్ఱెలను దాటుచున్న పొట్టేళ్లన్నియు చారలైనను పొడలైనను మచ్చలైనను గలవి** అని **చూడవ**లసినదిగా ఆ దూత యాకోబుకు చెప్పింది. దీనికి తోడు, ఆయనకు వ్యతిరేకంగా **లాబాను** ప్రయోగించిన ప్రతి ఒక్క మోసపూరితమైన పథకములు దూతకు తెలుసు. 31:9లో వలె తనకు సరిగా చెందవలసిన జంతువుల యొక్క జీతముల (31:12) నుండి ఆయనను మోసగించకుండా లాబాను యొక్క ప్రయత్నములను నీరుకార్చాడని దూత సూచిస్తున్నాడు. ఆఖరుగా, ఈ పరసంబంధమైన వ్యక్తి యెహోవా యొక్క దూతగా, అంటే కొన్నిసార్లు యెహోవా తన్నుతాను బయలుపరచుకున్న ఆయన దూతగా, బయలుపరచాడు. యాకోబుతో ఆ దూత అన్నాడు, **నీ వెక్కడ స్తంభముమీద నూనె పోసితివో, యెక్కడ నాకు మ్రొక్కుబడి**

**చేసితివో ఆ బేతేలు దేవుడను నేనే** [28:10-22[2]]. **ఇప్పుడు నీవు లేచి యీ దేశములో నుండి బయలుదేరి నీవు పుట్టిన దేశమునకు తిరిగి వెళ్లుము** అని (31:13). ఈ ఆఖరు మాట తన భార్యలకు యాకోబు చెప్తున్న దృఢమైన వాదన. హారానుకు తన ప్రయాణంలో పితరునితో ఉంటానని మరియు తన సంతానము వారు "భూమి మీద లెక్కకు ఇసుకరేణువులవలె" అగునట్లు ఆయనను కనాను దేశమునకు తిరిగి రప్పిస్తానని దేవుడు ఆయనకు వాగ్దానము చేశాడు (28:14, 15).

**వచనములు 14–16.** తన భార్యలకు ఈ నివేదికను చేసిన తరువాత, ఆయనను అనుసరించలాగున వారిని బ్రతిమాలుటకు యాకోబుకు చాలా తక్కువ కష్టం అవుతుంది. నిజానికి, తన నిర్ణయానికి మద్దతు తెలుపడానికి **రాహేలు మరియు లేయా**లు చాలా ఆతురతగా ఉన్నారు – ఏదో తమ భర్తను లాబాను వేరేవిధంగా చూచాడు అని కాదు, కాని వారికి దేవుడు చేసిన కార్యములను బట్టి యాకోబుకు మద్దతు తెలుపుటకు సిద్ధంగా ఉన్నారు. **యింక మా తండ్రి యింట మాకు పాలు పంపు లెక్కడివి?** అని వారు అడిగారు (31:14). లాబాను యొక్క స్వాస్థ్యములో వారికి ఏమైనా పాలు ఉన్నదా లేదా అనే ప్రశ్నను ఈ ఫిర్యాదు తెలియపరుస్తుంది, ఎందుకంటే ఆయన వీరిద్దరిని **అన్యులుగా చూచాడు** గనుక (31:15a). యాకోబు యొక్క పదునాలుగు ఏళ్ల శ్రమకు వారిని ఆయన **అమ్మేశాడు**, మరియు వారికి **రావలసిన ద్రవ్యమును బొత్తిగా తినివేశాడు** (אָכַל, *'akal*) లేదా "మ్రింగివేశాడు" (KJV; ASV; ESV) (31:15b). ఈ క్రమంలో, యాకోబు యొక్క సేవను బట్టి దేవుడు లాబాను యొక్క మందలను ఆశీర్వదించాడు (30:27-30; 31:41), కాని ఆయన కొరకు లాబాను ఏమియు ఉంచలేదు.

గడచిన ఆరు సంవత్సరాల కొలువు కాలంలో యాకోబును మోసగించుటకు ఆయన చేసిన ప్రయత్నముల కారణంగా, తమ తండ్రి యొక్క మందలు పరిమాణములోను సామర్థ్యతలోను క్షీణించినవి, కాని తమ భర్త యొక్క మందలు సంఖ్య పరంగాను బలం పరంగాను వృద్ధి చెందాయి. కాబట్టి, లాబాను తన కుమార్తెలను మరియు వారి **పిల్లలను**, వారికి న్యాయంగా చెందవలసిన **ధనము** వారికి చెందకుండా మోసగిస్తున్నాడు. ఆస్తుల కొరకు ఆయనకున్న తీరని ఆశ మరియు సంపదలను కూర్చుకొనుటకు ఆయన వేస్తున్న కపటోపాయములు ఆయన నుండి రాహేలు మరియు లేయాలను దూరం చేసినవి. వారి యొక్క కోరికను తమ తండ్రి న్యాయంగా పరిగణిస్తాడా అనే అవిశ్వాసాన్ని వారిలో పెంచాయి; కాబట్టి ఎటువంటి అభ్యంతరం లేకుండా వారు **దేవుడు నీతో చెప్పినట్లెల్ల చేయుమని** యాకోబుతో చెప్పారు (31:16).

## యాకోబు యొక్క రహస్య నిష్క్రమణ (31:17-21)

**[17]యాకోబు లేచి తన కుమారులను తన భార్యలను ఒంటెలమీద నెక్కించి**
**[18]కనానుదేశమునకు తన తండ్రియైన ఇస్సాకు నొద్దకు వెళ్లుటకు తన పశువులన్నిటిని, తాను సంపాదించిన సంపద యావత్తును, పద్దనరాములో తాను సంపాదించిన ఆస్తి యావత్తును తీసికొని పోయెను.**
**[19]లాబాను తన గొఱ్ఱెలబొచ్చు కత్తిరించుటకు వెళ్లియుండగా రాహేలు తన తండ్రి యింటనున్న గృహ దేవతలను దొంగిలెను.**
**[20]యాకోబు తాను పారిపోవుచున్నానని సిరియావాడైన లాబానుకు తెలియచేయక పోవుటవలన అతని మోసపుచ్చినవాడాయెను.**
**[21]అతడు తనకు కలిగినదంతయు తీసికొని పారిపోయెను. అతడు లేచి నది దాటి గిలాదను కొండతట్టు అభిముఖుడై వెళ్లెను.**

**వచనములు 17, 18.** హారానును విడచి కనానుకు తిరిగి రమ్మని తన భర్తకు చెప్పిన దేవుని పిలుపునకు రాహేలు మరియు లేయాలు అనుకూలంగా స్పదించారు గనుక, కదులుటకు ఏర్పాట్లు చేయాలి అనే గొప్ప కార్యములో **యాకోబు** నిమగ్నుడయ్యాడు. ఈ సమయానికి ఆయనకు నాలుగురు **భార్యలు,** ఒక డజను మంది **పిల్లలు,** దాసులు మరియు దాసీలు అనే పరిజనము, ఇంకా మందలమందల జంతువులు (30:43; 32:13-5) ఉన్నాయి. యాకోబు తన భార్యలను మరియు పిల్లలను **ఒంటెలమీద** ఎక్కించి తన ప్రయాణము కొరకు కావాల్సిన ప్రతిఒక్క దానిని, **తన పశువులన్నిటిని, పద్దనరాములో తాను సంపాదించిన సంపద యావత్తు**తో (28:1, 2పై గల వ్యాఖ్యలను చూడండి) సహా, తన అనుచరగణమంతటిని సిద్ధపరచాడు; అప్పుడు వారు **తన తండ్రియైన ఇస్సాకు** వద్దకు వెళ్లుటకు గాను **కనాను దేశమునకు** ప్రయాణమును సాగించిరి.

**వచనము 19.** యాకోబు నిష్క్రమణ గురించి **లాబాను**కు తెలియదు ఎందుకంటే ఆయన మరియు ఆయన కుమారులు గొఱ్ఱెలకు **బొచ్చు కత్తిరించుటకు**గాను ఇతర కాపరులతో చాలా దినములు కూడి ఉన్నారు (38:12, 13; 1 సమూ. 25:2-8; 2 సమూ. 13:23-25 చూడండి). మొదట చూస్తే, లాబాను గాని లాబాను కుమారులు గాని బొచ్చు కత్తిరించే సమయంలో యాకోబు మందలను కోల్పోయినట్లుగా లేరు. అయినను, మామ మరియు మేనల్లుడుకు మధ్యనున్న ఎడబాటు ఎంత తీవ్రమైనదో, దీని వలన తన గొఱ్ఱెలకు బొచ్చు కత్తిరించుటకు యాకోబు వేరే చోటకు వెళ్లవలసి వచ్చింది అన్న విషయాన్ని ఈ సందర్భం తేటతెల్లం చేస్తుంది.

లాబాను తన యింటి నుండి దూరంగా ఉన్నప్పుడు **రాహేలు** తన తండ్రికి చెందిన **యింటి దేవతలను** (תְּרָפִים, *th^erapim*) **దొంగిలెను** (న్యాయాధి. 18:17 చూడండి). ఈ విగ్రహాలు రాహేలు తన ఒంటె యొక్క గంతలో దాచుకొనుటకు వీలుగా ఉండే తన తండ్రి యొక్క దేవతల విగ్రహాలు (31:34), కాని దావీదు

కాలములో సాధారణంగా కనిపించే (1 సమూ. 19:13-16) మనిషి పరిమాణంలో ఉండే పెద్ద పెద్ద విగ్రహాలు మాత్రం కావు.

ఇటువంటి యింటి విగ్రహాలను లాబాను కలిగియుండటం అనేది లాబాను అనేకమంది దేవతల యందు విశ్వసించే బహుళ విశ్వాసి అని సూచిస్తుంది. యాకోబు వలన "దేవుడైన" (యెహోవా) ఆయనను ఆశీర్వదించాడని మునుపు చెప్పినప్పటికీ (30:27)[3] కూడా, తన స్థానిక మెసొపొతమియ దేవుళ్లను ఇంకా పట్టుకునే ఉన్నాడు; కాబట్టి వాటిని దొంగిలించడం అనేది తీవ్రమైన నేరం (31:30-32).

తన తండ్రి యింటి దేవతలను రాహేలు ఎందుకు దొంగిలించింది? ఈ ప్రశ్నకు అనేకమైన సాధ్యపడే సమాధానాలు ఇవ్వబడ్డాయి. మొదటిగా, యెహోవాపై ఆమెకు కొంతవరకు విశ్వాసమున్నప్పటికీ కూడా, ఈ దేవతలను కూడా కలిగి ఉండటం వలన తనలో సంతాన సాఫల్యతకు సహాయపడతాయి లేదా కనాను మార్గములో తన కుటుంబమునకు రక్షణగా ఈ దేవతలు ఉంటాయి అని అలోచించి ఉంటుంది. యాకోబు అనుచరగణంలో ఉన్న అనేక మంది కనాను దేశములోనికి చేరినప్పటికి వారివారి పితరుల దేవతలను తమతో తెచ్చుకున్నారు. వాటిని ఇచ్చివేయమని పితరుడు వారిని హెచ్చరించవలసి వచ్చింది, మరియు ఆయన వాటిని షెకెములో మస్తకి వృక్షము క్రింద పూడ్చి పెట్టాడు (35:2-4). ఆ సందర్భంలో పాతిపెట్టబడిన విగ్రహములలో రాహేలు తన తండ్రి యింట నుండి దొంగిలిన దేవతలు ఏవైనా ఉన్నాయా అనే విషయంపై ఈ వాక్య భాగము ఏమియు చెప్పుటలేదు.

సాధ్యమగు రెండవ సమాధానం ఏమంటే, తనను మరియు లేయాను ఏదో ఒక క్రయ వస్తువు క్రింద పరిగణించి యాకోబుకు అమ్మివేశాడు గనుక కసి మరియు కోపముతో ఆమె తన తండ్రి యింటి దేవతలను దొంగిలించింది అనునది. తరువాత గడిచిన సంవత్సరములలో, లాబాను తమ ద్రవ్యమును బొత్తిగా తినేసి వారికి ఏమియు లేకుండా చేశాడు (31:14, 15). కాబట్టి, తమతో ఆ విధంగా ప్రవర్తించినందుకు లెక్క సరి చేయడానికి ఆ దేవతలను దొంగిలించడం రాహేలు యొక్క విధానమై ఉండవచ్చు.

మూడవ సలహా మెసొపొతమియలోని (క్రీ.పూ. పదిహేనవ శతాబ్దమునకు చెందిన) నూజి రాతిపలకల నుండి ఉంది. యింటి దేవతలను కలిగియున్నవారికి వ్యక్తి యొక్క సంస్థానంలో ప్రధాన భాగమునకు చట్టబద్ధ హక్కును ఇస్తుందని ఈ పలకలు సూచిస్తున్నాయి.[4] కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో ఇది వాస్తవం, ప్రత్యేకంగా కుమార్తెలు, అల్లుళ్లు, లేదా దత్తత పుత్రుల విషయంలో ఇది వాస్తవమే.[5] కాని, తన తండ్రి యొక్క సంస్థానములో ముఖ్యమైన వారసుని హోదాను తనకొరకు లేదా యాకోబు కొరకు దక్కించుకోవాలన్నదే రాహేలు ఆలోచనైతే, అసలు ఈ ఆలోచన ఎలా కార్యరూపం దాల్చింది అనేది సహజమైన ప్రశ్న. ముఖ్యంగా ఆమెయు ఆమె యొక్క కుటుంబము, బహుశా మంచి కొరకే కావచ్చు,

తమ కౌటుంబిక గృహము నుండి పారిపోతున్నారు గనుక. ఇంకా చూస్తే, దేవుని ఆశీర్వాదముల వలన యాకోబు ఇప్పుడు లాబాను కంటే సంపన్నుడు అయ్యాడు. భవిష్యత్తులో ఒక సమయంలో తిరిగి హారానుకు వెళ్లి తన సహోదరుల యొక్క కోపానికి పాత్రులు అవ్వడానికి వారికి అవసరం లేదు. తన తండ్రి దేవతలను దొంగిలుటలో రాహేలు యొక్క ఆలోచనను ఈ వాక్యము చెప్పుట లేదు గనుక, ఈ సూచనలలో ఏదైనా కేవలం ఊహాజనికమైనవిగానే మిగిలిపోతాయి.

**వచనము 20.** ఇరువది సంవత్సరములలో లాబాను యాకోబును అనేక మార్లు మోసగించాడు; ఇప్పుడు **యాకోబు తాను పారిపోవుచున్నానని సిరియావాడైన లాబానుకు తెలియచేయక పోవుటవలన అతని మోసపుచ్చినవాడాయెను.** "మోసపుచ్చినవాడు" అని అనువదించుటకు బదులు, హెబ్రీ వాక్యము యొక్క అక్షర అనువాదము ఆయన తన మామ యొక్క "హృదయమును దొంగిలించాడు" అని వస్తుంది. 19వ వచనములో రాహేలు యింటి దేవతలను దొంగిలిన క్రమంలో ప్రయోగించిన పదమే ఇక్కడ కూడా పునరావృతమైనది. ఆమె లాబాను దేవతలను "దొంగిలించింది" (גָּנַב, *ganab*), యాకోబు తన హృదయాన్ని "దొంగిలించాడు" (*ganab*). యాకోబు యొక్క నిష్క్రమణ గూర్చి విన్నప్పుడు లాబాను అనుభవించిన వేదన మరియు కోపాన్ని ఈ వాక్యము చిత్రిస్తుంది. విలువుగల తన ఆస్తులతో పారిపోయి తన అల్లుడు తన హృదయమును దొంగిలించాడా అన్నట్లుగా ఈ వాక్యము ప్రయోగించబడింది. లాబాను యొక్క మాయను త్రిప్పి కొట్టడం ద్వారా యాకోబు తన కుమార్తెలను, తన మనుమళ్లను మనుమరాలిని, దేవుడు ఆయనకు దయచేసిన పశువులు మరియు మందలలోనుండి అనేకమైన వాటిని తీసుకెళ్లాడు.

**వచనము 21.** కాబట్టి, యాకోబు **తనకు కలిగినదంతయు తీసికొని పారిపోయెను;** మరియు ఆయన **యూఫ్రటీసు నది** దగ్గరకు వచ్చినప్పుడు, దానిని ఆయన **దాటాడు.** అప్పుడు ఆయన **గిలాదను కొండతట్టు అభిముఖుడై వెళ్లెను,** ఈ గిలాదు కొండ గలిలయ సముద్రమునకు దక్షిణాన యొర్దాను నదికి తూర్పు భాగాన ఉంది. ఇరవై సంవత్సరముల క్రితం అసలు ఏమీ లేకుండా కనాను నుండి హారానుకు ప్రయాణమును చేపట్టాడు; ఇప్పుడైతే పారిపోతున్న వాడైనప్పటికీ, సంపన్నునిగా ఇంటికి తిరిగి వస్తున్నాడు.

## లాబాను తరుముట మరియు విచారణ చేయుట (31:22-35)

**[22]యాకోబు పారిపోయెనని మూడవ దినమున లాబానుకు తెలుపబడెను. [23]అతడు తన బంధువులను వెంటబెట్టుకొని, యేడు దినముల ప్రయాణమంతదూరము అతని తరుముకొని పోయి, గిలాదు కొండమీద అతని కలిసికొనెను. [24]ఆ రాత్రి స్వప్నమందు దేవుడు సిరియావాడైన లాబాను నొద్దకు వచ్చి–నీవు యాకోబుతో మంచిగాని చెడ్డగాని పలుకకుము జాగ్రత్త సుమీ అని**

**అతనితో చెప్పెను. 25లాబాను యాకోబును కలిసికొనెను. యాకోబు తన గుడారము
ఆ కొండమీద వేసికొనియుండెను; లాబానును తన బంధువులతో గిలాదు కొండమీద
గుడారము వేసికొనెను. 26అప్పుడు లాబాను యాకోబుతో–నీవేమి చేసితివి? నన్ను
మోసపుచ్చి, కత్తితో చెరపట్టబడిన వారినివలె నా కుమార్తెలను కొనిపోవనేల?
27నీవు నాకు చెప్పక రహస్యముగా పారిపోయి నన్ను మోసపుచ్చితివేల?
సంభ్రమముతోను పాటలతోను మద్దెలతోను సితారాలతోను నిన్ను సాగనంపుదునే.
28అయితే నీవు నా కుమారులను నా కుమార్తెలను నన్ను ముద్దుపెట్టుకొననియ్యక
పిచ్చిపట్టి యిట్లు చేసితివి. 29మీకు హాని చేయుటకు నాకు చేతనవును; అయితే
పోయిన రాత్రి మీ తండ్రియొక్క దేవుడు–నీవు యాకోబుతో మంచి గాని చెడ్డగాని
పలుకకుము జాగ్రత్త సుమీ అని నాతో చెప్పెను. 30నీ తండ్రి యింటిమీద బహు
వాంఛగల వాడవై వెళ్లగోరినయెడల వెళ్లుము, నా దేవతల నేల దొంగిలితివనగా
31యాకోబు–నీవు బలవంతముగా నా యొద్దనుండి నీ కుమార్తెలను
తీసుకొందువేమో అనుకొని భయపడితిని 32ఎవరియొద్ద నీ దేవతలు కనబడునో
వారు బ్రదుకకూడదు. నీవు నా యొద్దనున్న వాటిని మన బంధువుల యెదుట
వెదకి నీ దానిని తీసికొనుమని లాబానుతో చెప్పెను. రాహేలు వాటిని దొంగిలెనని
యాకోబునకు తెలియలేదు. 33లాబాను యాకోబు గుడారములోనికి లేయా
గుడారములోనికి యిద్దరి దాసీల గుడారములలోనికి వెళ్లెను గాని అతనికేమియు
దొరకలేదు. తరువాత అతడు లేయా గుడారములోనుండి బయలుదేరి రాహేలు
గుడారములోనికి వెళ్లెను. 34రాహేలు ఆ విగ్రహములను తీసికొని ఒంటె సామాగ్రిలో
పెట్టి వాటిమీద కూర్చుండెను. కాగా లాబాను ఆ గుడారమందంతటను తడవి
చూచినప్పటికీ అవి దొరకలేదు. 35ఆమె తన తండ్రితో–తమ యెదుట నేను
లేవలెనందున తాము కోపపడకూడదు; నేను కడగానున్నానని చెప్పెను. అతడెంత
వెదకినను ఆ విగ్రహములు దొరకలేదు.**

**వచనములు 22, 23.** దరిదాపుగా మూడు దినముల వరకు కూడా **యాకోబు పారిపోయిన** సంగతి **లాబాను**కు తెలియలేదు. తన అల్లుడు వెళ్లిపోయాడని ఆయనకు వార్త వచ్చినప్పుడు, ఆయన తన **బంధువులను** సమకూర్చాడు. సుస్పష్టంగా, సైనిక ఆధిపత్యం ఉండటానికి తన వంశము వారినందరినీ అందులో కలుపుకున్నాడు. వారు యాకోబును మరియు తన అనుచరగణాన్ని **యేడు దినముల ప్రయాణమంత దూరము తరిమి గిలాదు కొండమీద అతని కలిసికొనెను.** “తరిమి” అని ప్రయోగించబడిన పదము (רָדַף, *radap*) సాధారణంగా “ఒక మనిషి లేదా ఒక గుంపువారు యుద్ధము కొరకు లేదా పగ తీర్చుకొనుటకొరకు మరొకరిని తరుముట”[6] అనే అర్థంలో ప్రయోగిస్తారు.

“యేడు దినముల ప్రయాణమంత దూరము” అనే పదసమూహము కొంత ఇబ్బందిని కలిగిస్తుంది, ఎందుకంటే హారాను నుండి గిలాదు వరకు గల దూరము 350 మైళ్లు మాత్రమే. ఒక వారంలో ఈ దూరాన్ని చేరుకోవాలంటే లాబాను

మరియు తన మనుష్యులు రోజుకు సుమారు ఏబది మైళ్ల దూరం ప్రయాణం చేయవలసి ఉంటుంది, ఇది చాలా పెద్ద దూరం. కాబట్టి, "యేడు దినములు" అనేది సుమారుగా చెప్పబడింది లేదా కొన్ని దినములు అని చెప్పుటకు ఒక జాతీయముగా ప్రయోగించబడింది.

లాబాను యాకోబును త్వరలోనే ఎందుకు అందుకోలేక పోయాడు? యాకోబు యొక్క బృందంలో ఉన్న స్త్రీలు, పిల్లలు, గొఱ్ఱెలు, మేకలు మరియు ఇతర జంతువులు చాలా తక్కువ వేగంతో వెళ్లి ఉంటారు కదా. మూడు విషయాలను గుర్తుంచుకోవాలి. మొదటిది, యాకోబు యొక్క గుంపు అంతా మూడు దినములు ముందే మొదలయ్యారు. రెండవదిగా, వారు లాబాను నుండి పారిపోతున్నారు గనుక తన ప్రజలు వేగంగా ప్రయాణించారు మరియు సాధారణంగా కంటే కూడా తమ జంతువులను వేగంగా తోలారు. మూడవదిగా, యాకోబు యొక్క నిష్క్రమణ గూర్చి విన్న తరువాత లాబాను తన గొఱ్ఱెలకు బొచ్చు కత్తిరించడానికి, తన మనుష్యులను సేకరించడానికి మరియు తన ప్రయాణము కొరకైన నిత్యావసర వస్తువులను సమకూర్చుకొనడానికి మరికొన్ని దినములు తీసుకొని ఉంటాడు.

**వచనము 24.** యాకోబును తరుముతున్న క్రమంలో **రాత్రి స్వప్నమందు దేవుడు సిరియావాడైన లాబాను నొద్దకు వచ్చి–నీవు యాకోబుతో మంచిగాని చెడ్డగాని పలుకకుము జాగ్రత్త సుమీ అని అతనితో చెప్పెను.** తన అల్లుడిపై దాడి చేయుటకు లాబాను ఆలోచిస్తున్నాడని ఎరిగినవాడై, యాకోబును భయపెట్టవద్దని లేదా ఏ విధంగానైనా ఆయనను హానిపరచవద్దని దేవుడు హెచ్చరించాడు. ఇది చేయుట ద్వారా, తనతో ఉంటూ తనను కాపాడతానని మరియు కనాను దేశమునకు తనను సురక్షితముగా తీసుకువస్తానని దేవుడు బేతేలులో యాకోబుతో చేసిన వాగ్దానమును నెరవేర్చుతున్నాడు (28:15).

**వచనము 25.** సుదూర ప్రయాణము తరువాత **లాబాను యాకోబును కలిసికొనెను, యాకోబు తన గుడారము ఆ కొండమీద వేసికొనియుండెను.** ఇదే విధంగా, లాబాను మరియు ఆయుధులైన తన అనుచరగణము **గిలాదు కొండమీద గుడారము వేసికొనెను.** ఈ రెండు దండులు కూడా యొర్దాను నదికి తూర్పు దిక్కున ఉన్నాయి, మరియు ఇక్కడ ఇవ్వబడిన వివరణ అదే సాధారణ ప్రాంతంలో ఉన్న రెండు పర్వత శిఖరములను సూచిస్తుంది, అంటే వ్యతిరేకులైన ఈ ఇద్దరు గుంపుల వారు ఒకరినొకరు చూచుకొనునట్లు వీలుగా, మిస్పా మరియు గిలాదు[7] పర్వతముల శిఖరములపై ఉన్నారు.

**వచనము 26.** విరోధమైన ఇట్టి వైఖరితో **లాబాను యాకోబు**ను ఎదుర్కొని అడుగుతున్నాడు: **నీవేమి చేసితివి . . . ?** నిందితుడు అనాలోచితంగా ప్రవర్తించాడని నిందను ఆరోపించేవాడు నమ్మినప్పుడు ఇటువంటి ప్రశ్నలను అడుగుతాడు (3:13; 4:10; 12:18; 20:9; 26:10). మరలా, ఈ ఇద్దరి మనుష్యుల ఉదంతంలో వ్యంగ్యాస్త్రములు కూడా ఉన్నాయి; తన మామ తనకు రాహేలును ఇచ్చి వివాహము చేయుటకు బదులు లేయాను ఇచ్చి వివాహము

చేసినప్పుడు కూడా ఆ పెండ్లి రాత్రికి తరువాత ఉదయం యాకోబు లాబానును ఇటువంటి ప్రశ్నే అడిగాడు (29:25). యాకోబు తనను **మోసపుచ్చి, కత్తితో చెరపట్టబడిన వారినివలె** తన **కుమార్తెలను కొనిపోయా**డని సిగ్గుమాలిన నిందను లాబాను తన ప్రశ్నతో జతచేశాడు.

ఇక్కడ యాకోబును తరుముటకు తనతో బాటు వచ్చిన తన బంధువర్గమును ఆకట్టుకొనుటకుగాను లాబాను తన పదప్రయోగమును జాగ్రత్తగా ఎన్నుకుంటున్నాడు. హృదయం విరిగిన తండ్రిలా ఆయన మాట్లాడుతున్నాడు, ఏదో తన కుమార్తెలు వారి ఇష్టమునకు విరుద్ధముగా యుద్ధములో చెరపట్టబడిన వారిలా ఆయన ప్రవర్తిస్తున్నాడు. తన తండ్రి యొక్క అత్యాశను మరియు మోసమును తప్పించుకొనుటకుగాను రాహేలు మరియు లేయాలు తన భర్తతో పారిపోవుటకు అంగీకరించారనే విషయం లాబానుకు తెలియదు. యాకోబుకు బదులు తన కుమార్తెలను "అన్యులుగా" మరియు బానిసలుగా (31:15) చూచినది లాబానే.

**వచనములు 27, 28.** వేషధారణతో కూడిన నిందారోపణ యాకోబుపై కొనసాగింది. ఆయన ఏదో బాధితుడుగాను మరియు యాకోబు అయితే **రహస్యంగా** పారిపోయి తమను **సంభ్రమముతోను పాటలతోనూ మద్దెలతోను సితారాలతోను** వీడ్కోలు పలికి **ఆనందించుటకు** తనకు అవకాశమివ్వని హృదయంలేని స్నేహితునిగాను అభివర్ణిస్తూ నటించాడు. అట్టి పండుగల లాంటి వేడుకల్లో తరచుగా సంగీతం ఉంటూ ఉండేది (యోబు 21:12; లూకా 15:25).

వినుచున్న బంధువుల హావాభావాలకు హత్తుకునేట్టు ఉండులాగున, మరియు బహుశా తన కుమార్తెలకు కూడా అయి ఉండవచ్చు, లాబాను తన **కుమారులను** (అంటే, మనుమళ్లు మనుమరాలు అని అర్థం)[8] తన **కుమార్తెలను** (రూతు 1:9, 14 చూడండి) **ముద్దుపెట్టుకొననియ్యక** పంపుటలో ఎంతటి హృదయకాఠిన్యం గలవాడో అని యాకోబును నిందిస్తున్నాడు. లాబాను తప్పక యాకోబును తన కుమార్తెలతో మరియు మనుమళ్లు-మనుమరాలితో కనాను వెళ్లుటకు అనుమతించేవాడు కాదనే విషయం లాబాను గూర్చి తెలిసిన వారికందరికీ తెలుసు. వారు విడచి వెళ్లకుండా ఉండటానికి ఆయన సాధ్యపడే అన్ని విధానాలు ప్రయత్నించాడు.

**వచనము 29.** తన కుమార్తెలను మరియు మనుమళ్లు-మనుమరాలిని అపహరించుకొనిపోతున్నందుకు గాను యాకోబుకు **హాని** చేయుటకు లేదా చంపుటకు సహితము నిశ్చయంగా లాబానుకు **శక్తి** ఉన్నను, ఈ కుటుంబ సభ్యులను పూర్తిగా దూరము చేసుకోవాలని ఆయన అనుకోలేదు. **దేవుడు** ఒకవేళ ఆయనతో **నీవు యాకోబుతో మంచి గాని చెడ్డగాని పలుకకుము జాగ్రత్త సుమీ** అని చెప్పకపోతే తన అల్లుడిని చాలా సంవత్సరాల ఒప్పందపు బానిసత్వములోనికి బలవంతము చేయాలని ఆయన ఆలోచన (31:24). దేవుడే యాకోబును కాపాడేవాడు, మరియు తనతో కఠినముగా ప్రవర్తించకుండా లాబానును

నిర్బంధించాడు.

**వచనము 30.** ఒక క్షణం పాటు చాలా కాలంగా యాకోబు దూరంగా ఉంటున్న తన **తండ్రి యింటి**కి తిరిగి వెళ్లాలన్న యాకోబు ఆశకు లాబాను సానుభూతిని చూపినవాడిగా కనబడుతున్నాడు. కాని, లాబాను ఎక్కువ సేపు తననూ తాను ఆపుకోలేకపోయాడు గనుక **నా దేవతల నేల దొంగిలితి**వని మరొక ప్రశ్నతో నిలదీసినప్పుడు తన అల్లుడిపై ఆయనకున్న ఆగ్రహం పెల్లుబికింది.

**వచనము 31.** ఆఖరుకి, లాబాను చేస్తున్న నేరారోపణలకు **యాకోబు** స్పందించాడు. రహస్యముగా తన ప్రజలతో మరియు తన యావదాస్తితో బయలుదేరుట ద్వారా కుటుంబ సంప్రదాయాన్ని అతిక్రమించాడని ఆయన ఒప్పుకున్నాడు. అయినప్పటికీ ఆయన అంటాడు లాబాను **బలవంతముగా** [తన] **కుమార్తెలను** [తన వద్ద నుండి] **తీసుకుంటాడేమో అనుకొని భయపడ్డాను** అని.

**వచనము 32.** రెండవ ప్రశ్న విషయంలో, లాబాను **దేవతల**ను గూర్చి అసలు ఆయనకు కొంచెమైనా తెలియదు అని యాకోబు అన్నాడు; మరియు వాటిని తమవద్ద ఉంచుకున్న వారెవరైనా సరే వారిపై మరణ ప్రమాణమును ఒట్టుగా వేశాడు. ఆయన తన నిజాయితీని ఉద్ఘాటిస్తున్నాడు, మరియు ఈ దొంగతనాన్ని చాలా తీవ్రమైన నేరముగా తాను పరిగణిస్తున్నాడని తన ప్రమాణము తెలియజేస్తుంది. తన కుటుంబ సభ్యులలో ఒకరు లాబానుకు చెందినది ఏదన్నా తీసుకుని ఉంటారన్న విషయం ఆయనకు తెలియదు గనుక, వారి సంచులను వెదకి తనకు కలిగినది ఏదైనా ఉన్నదేమో తీసుకొనమని ఆయనను అనుమతించాడు. భయంకరమైన మరియు ఉత్కంఠభరితమైన ఈ సన్నివేశాన్ని వివరిస్తూ **రాహేలు** [తనకు ఇష్టురాలైన భార్య] **వాటిని దొంగిలెనని యాకోబునకు తెలియలేదు** అని వాక్యము చెప్తుంది (31:19 చూడండి).

**వచనము 33.** తన పరిశోధనను **లాబాను యాకోబు గుడారములో** ప్రారంభించాడు ఎందుకంటే ఆయన దృష్టిలో యాకోబే ప్రధానమైన ముద్దాయి, కాని అక్కడ ఏమియు కనుగొనలేకపోయాడు. ఆ తరువాత **లేయా గుడారము**నకు వెళ్లి అక్కడ జాగ్రత్తతో పరిశీలించాడు, ఆ తరువాత తన **యిద్దరు దాసీల గుడారములలో** వెదికాడు, కాని తన దేవతల యొక్క జాడ అక్కడ కూడా తెలియలేదు. ఆఖరుగా, ఆయన **రాహేలు గుడారములోనికి ప్రవేశించాడు.**

**వచనము 34.** లాబాను ఆ గుడారమంతా **తడవి చూచినప్పటికి**, మరలా ఆ దిగుమతి/ఎగుమతి నిషేధించబడిన సామాగ్రిని అక్కడ కూడా కనుగొనలేకపోయాడు. "తడవి" అనే పదము מָשַׁשׁ (*mashash*) నుండి వస్తుంది, ఈ హెబ్రీ పదము చీకటిలో తడుముట అనే అర్థాన్ని ఇస్తుంది (ద్వితీ. 28:29; యోబు 5:14; 12:25). గ్రుడ్డివాడైన ఇస్సాకు యాకోబు చేతులను తడిమినప్పుడు (27:12, 22) మరియు గ్రుడ్డివాడైన సమ్సోను దేవాలయ స్థంభాలను తడిమినప్పుడు (న్యాయాధి. 16:26) ఇదే పదము ప్రయోగించబడింది.

ఈ ఉత్కంఠ శిఖరాగ్రమున ఉండగా లాబాను యొక్క దేవతలు ఎక్కడ ఉన్నారో రచయిత బయలుపరచాడు: **రాహేలు ఆ విగ్రహములను తీసికొని ఒంటె సామాగ్రిలో పెట్టి వాటిమీద కూర్చుండెను.** మునుపు, హారానును విడచేటప్పుడు, ప్రయాణములో స్వారీ చేయుటకు గాను యాకోబు "తన భార్యలను మరియు పిల్లలను ఒంటెలపై ఉంచాడు" (31:17). ప్రతి దినాంతమందు వారు తమ గుడారమును పాతినప్పుడల్లా, ఒంటె యొక్క సామాగ్రి బహుశా తీయబడి స్వారీకారుని గుడారములలో ఉంచేవారు. ఉత్తర సిరియాకు చెందిన ఒక అవశేషములో (క్రీ.పూ. పదవ శతాబ్దమునకు చెందినది) ఒంటెను స్వారీ చేసేవాడు సామాగ్రిని భద్రపరచుటకు వీలుగానున్న పెట్టె ఆకారములో ఉన్న ఒక గంతపై కూర్చుని ఉండుట కనబడుతుంది.[9] యింటి దేవతలను దాచుటకు బహుశా రాహేలు ఇటువంటి ఒక పెట్టెనే గంతగా వాడి ఉంటుంది; ఇది సులువుగా తన గుడారములో ఒక పీటలాగా ఉపయోగపడి ఉంటుంది.

ఈ దేవతలను దొంగిలించి దాచుట ద్వారా రాహేలు తన తండ్రికి అధమమైన అగౌరవాన్ని చూపింది. తన దృష్టిలో ఆయన తన నమ్మకత్వాన్ని మొత్తంగా కోల్పోయాడు, మరియు తన భర్తను మోసగించి తన వైవాహిక ప్రణాళికలను భంగము చేసి, యాకోబుకు మొదటి బిడ్డను కన్న లేయాతో ఏళ్ల తరబడి విసుగుపోయిన పోరాటమునకు కారకుడైన తన తండ్రికి తిరిగి ఆమె వెల చెల్లిస్తున్నట్లుగా ఉంది.

**వచనము 35.** లాబాను రాహేలు యొక్క గుడారమును వెదుకుతుండగా, తన ఒంటె యొక్క గంతపై ఆమె కూర్చునే ఉంది. ప్రాచీన పశ్చిమ ఆసియాలో, పెద్దలైన వారు ఉన్నప్పుడు చిన్నలైనవారు నిలువబడి ఉండటం అనేది సంప్రదాయం (లేవీయ. 19:32). అమర్యాదకరంగా అగుపడుతున్న తన ప్రవర్తనను గూర్చి **తన తండ్రి** ఆమెను ప్రశ్నించే వరకు రాహేలు ఆగలేదు. కాని, తానంతట తానే మర్యాదగా అంటుంది: **తమ యెదుట నేను లేవలెనందున తాము**[10] **కోపపడకూడదు; నేను కడగానున్నానని** [ఋతుస్రావంలో ఉన్నానని] **చెప్పెను.** రాహేలు కూడా ఇక్కడ మోసగత్తెగానే ఉంది. తన దగ్గరకు తన తండ్రి రావడానికి వీలుకాని సమయము అది అని ఆమె తన తండ్రి ఆలోచించేటట్లు చేసింది. తరువాత కాలంలో, మోషే ధర్మశాస్త్రము క్రింద, స్త్రీ తన నెలసరి ఋతుస్రావంలో అపవిత్రంగా ఉంటుందని చెప్పబడింది; ఆమె దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరు కూడా అపవిత్రులుగానే పరిగణించబడేవారు (లేవీయ. 15:19). పురాతన కాలముల నుండి ఇటువంటి ఆలోచనే ఒకటి ఉండేది కాబోలు, ఎందుకంటే ఎటువంటి తదుపరి దర్యాప్తు లేకుండా లాబాను రాహేలు యొక్క వివరణను అంగీకరించాడు.[11]

# యాకోబు తన మామకు కోపముగా ప్రత్యుత్తరమిచ్చుట

# (31:36-42)

**36యాకోబు కోపపడి లాబానుతో వాదించి అతనితో-నీవిట్లు మండిపడి నన్ను
తరుమ నేల? నేను చేసిన ద్రోహమేమి? పాపమేమి? 37నీవు నా సమస్త సామగ్రి
తడివి చూచిన తరువాత నీ యింటి వస్తువులన్నిటిలో ఏది దొరికెను? నా వారి
యెదుటను నీ వారియెదుటను అది యిట్లు తెచ్చిపెట్టుము; వారు మన ఉభయుల
మధ్య తీర్పు తీర్చుదురు. 38ఈ యిరువది యేండ్లు నేను నీయొద్దనుంటిని. నీ
గొర్రెలైనను మేకలైనను ఈచుకొని పోలేదు, నీ మంద పొట్టేళ్లను నేను తినలేదు.
39దుష్ట మృగములచేత చీల్చబడినదానిని నీ యొద్దకు తేక ఆ నష్టము నేనే
పెట్టుకొంటిని. పగటి యందు దొంగిలింపబడిన దాని నేమి రాత్రియందు
దొంగిలింపబడినదాని నేమి నాయొద్ద పుచ్చుకొంటిని; నేను ఈలాగుంటిని. 40 పగటి
ఎండకును రాత్రి మంచుకును నేను క్షీణించిపోతిని; నిద్ర నా కన్నులకు
దూరమాయెను. 41ఇదివరకు నీ యింటిలో ఇరువది యేండ్లు ఉంటిని. నీ యిద్దరి
కుమార్తెల నిమిత్తము పదునాలుగేండ్లును, నీ మంద నిమిత్తము ఆరేండ్లును నీకు
కొలువు చేసితిని. అయినను నీవు నా జీతము పదిమారులు మార్చితివి. 42నా తండ్రి
దేవుడు, అబ్రాహాము దేవుడు, ఇస్సాకు భయపడిన దేవుడు నాకు
తోడైయుండనియెడల నిశ్చయముగా నీవు నన్ను వట్టి చేతులతోనే పంపివేసి
యుందువు. దేవుడు నా ప్రయాసము నా చేతుల కష్టమును చూచి, పోయిన రాత్రి
నిన్ను గద్దించెనని లాబానుతో చెప్పెను.**

**వచనము 36. లాబాను** తనకు చెందినవి ఏమియు లేవని గ్రహించెను గనుక, **యాకోబు** ఇప్పుడు సంపూర్ణంగా విముక్తి పొందినవానిగా భావించాడు. తన కోపమును ఈ విధముగా చూపించెను, **నీవిట్లు మండిపడి నన్ను తరుమ నేల? నేను చేసిన ద్రోహమేమి? పాపమేమి?** తన మామ సైనిక బృందంతో కలసి తన కుమార్తెలను, మనుమళ్లను, ఆస్తిని మరియు దేవుళ్లను అపహరించిన ఒక సామాన్య దొంగ వలె ఆయనను వేటాడాడు.

**వచనము 37.** తనకు విరోధంగా జరిగిన వేధింపులకు మరియు అతని తప్పుడు ఆరోపణలకు యాకోబు లాబానును సవాలు చేసాడు. ఈ విధంగా అడిగాడు, **నీవు నా సమస్త సామగ్రి తడివి చూచిన తరువాత నీ యింటి వస్తువులన్నిటిలో ఏది దొరికెను?** లాబానుకు ఏదీ దొరకలేదు గనుక, దొంగిలించబడిన వస్తువులను యాకోబు **వారి యెదుటను** మరియు లాబాను **వారియెదుటను తెచ్చిపెట్టుమని** సవాలు విసరెను. తద్వారా వారు **ఉభయుల మధ్య తీర్పు తీర్చుదురు.** John E. Hartley ఈ పరిశీలన ఇచ్చెను: "ఈ పద్ధతిని ఉపయోగించుట ద్వారా యాకోబు లాబాను యొక్క స్థాయిని కుటుంబ యజమాని

నుండి సభ ముందు నిలువబడిన ఒక సామాన్య మానవునిగా మార్చాడు."[12] అక్కడ చూచుచున్న దాసులు మరియు తనవారి దృష్టిలో లాబాను అబద్ధాలకోరుగా మరియు మోసగాడుగా పరిగణింపబడ్డాడు.

**వచనము 38.** యాకోబు ఇంకా ముగించలేదు. తన మామ వద్ద నమ్మకంతో **యిరువది యేండ్లు** అవమానం రేకెత్తించడానికి ఎటువంటి కార్యము చేయలేదని యాకోబు ఆలోచించిన కొలదీ, తనకు మరింత కోపము వస్తుంది. తను అనుభవించిన బాధలను అన్యాయమును జ్ఞప్తికి తెచ్చుకోవడం ప్రారంభించాడు. యాకోబు లాబాను యొక్క మందను మంచిగా చూచుకున్నాడు తద్వారా అతని ఆడు **గొర్రెలైనను** మరియు ఆడు **మేకలైనను** గర్భస్రావం అనుభవించలేదు. యాకోబు తన మామ యొక్క **మందలో పొట్టేళ్లను** ఎన్నడూ **తినలేదు** (యెహేజ్కేలు 34:3, 8, 10).

**వచనము 39.** పశ్చిమ ఆసియాలో తమ నియంత్రణకు అధికంగా ఉన్న నష్ట పరిహారమునకు కాపరులు బాధ్యులు కానప్పటికీ కూడా దుష్ట **మృగముల** చేత చీల్చబడిన సంఘటనలో, చంపబడిన జంతువుల నష్టమును యాకోబు మోసెను.[13] కాపరుల యొక్క బాధ్యత పగటియందు జరుగు జంతువుల దొంగతనమునకే గాని రాత్రి జరిగేవాటికి కాదు. ఇరవై నాలుగు గంటలు కాపరి మేల్కొని ఉండి కాపలా కాయాలని యజమాని అనుకోకూడదు. **పగటి యందు దొంగిలింపబడిన** జంతువునేమి **రాత్రియందు దొంగిలింపబడిన జంతువు నేమి . . .** దాని వెలను లాబాను యాకోబు యొద్ద పుచ్చుకున్నాడు.

**వచనము 40.** తను చాలా సంవత్సరాలు విధేయతగా కొలువు చేసినపప్పుడు తన మామ తనను మెచ్చుకోనప్పటికీ, యాకోబు కష్ట షరతులతో కూడా గొర్రెలను కాయుటను కొనసాగించెను. హారానుకు దూరముగా విశాలమైన ప్రాంగణంలో తన యొక్క అనుభవమును గుర్తుచేసుకొనెను: **పగటి ఎండకును రాత్రి మంచుకును నేను క్షీణించిపోతిని** [యిర్మియా 36:30 చూడండి]; **నిద్ర నా కన్నులకు దూరమాయెను.** గొర్రెల పట్ల ఆయన శ్రద్ధ నిద్రలేని రాత్రులను గడుపుటకు మరియు అవరోధములను ఎదురించుటకు కారణమైయ్యింది.

**వచనము 41. లాబాను** యింటిలో **ఇరువది యేండ్లు** ఉండెనని రెండవ మారు తెలియజేసెను, అయినప్పటికీ, లాబాను అతనిని అల్లుడు వలె కాక ఒక పని వాని వలె లేదా బానిస వలె చూసెను. తన మామ యొక్క **యిద్దరి కుమార్తెల** నిమిత్తము ఆయన **పదునాలుగేండ్లును** గడిపినట్లుగా తెలియపరచెను; కానీ, బహుశా రాహేలును మరియు లేయాను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక, అతను నేర్పుగా తన వివాహంలో వారి తండ్రి యొక్క వంచనను తొలగించెను. అప్పుడు, అతని **మందను** పెంచడానికి తను గడిపిన **ఆరు సంవత్సరాలను** తెలియజేసి, లాబానును మోసగాడుగా పరిగణించి వానికి ఇలా గుర్తు చేసెను, **నీవు నా జీతము పదిమారులు మార్చితివి.** దీని అర్థం బహుశా చాలాసార్లు. మరో మాటలో, యాకోబును మోసపుచ్చి మరియు దొంగిలించాడనే ఆరోపణను అతనిపై వేసిన ఈ

వ్యక్తి తనకు తానే మోసగాడు మరియు అబద్ధికుడు. "తనను శిక్షించడానికి ఆయనతో వచ్చిన వారందరు కూడా ఈ మోసములో పాలివారుగా" యాకోబు సూచించాడు.

**వచనము 42.** వాస్తవానికి, **అబ్రాహాము దేవుడు, ఇస్సాకు భయపడిన దేవుడు** అని పితరుడు పిలచిన దేవుడు జోక్యం చేసికొనుట ద్వారా యాకోబు లాబాను యొక్క మోసపూరిత ప్రణాళిక నుండి తప్పించుకొనెను. రెండవ వ్యక్తీకరణం ఇస్సాకు భయపడిన, గౌరవించిన మరియు ఆరాధించిన దేవుడు (యెషయా 8:13) అని సూచిస్తుంది. అతని అల్లుడితో "మంచి గాని చెడ్డ గాని పలుకకుము" (31:29) అని మునుపటి **రాత్రి** దేవుడు హెచ్చరించిన విషయమును లాబానుకు గుర్తు చేయుటకు యాకోబు బహుశా ఇలా స్పందించియుండవచ్చు. యాకోబు ఈ విధముగా కొనసాగించెను, ఈ విషయాల్లో దేవుడు ఒకవేళ తన పైపు లేకపోతే, లాబాను **నిశ్చయముగా** (తనను)**వట్టి చేతులతోనే పంపివేసేవాడు.** దేవుడు ఈ విషయంలో రద్దు చేసి **గద్దించెను** గనుక అలా జరుగలేదు.

## యాకోబు మరియు లాబాను మధ్య నిబంధన (31:43-55)

**[43]అందుకు లాబాను- ఈ కుమార్తెలు నా కుమార్తెలు, ఈ కుమారులు నా కుమారులు, ఈ మంద నా మంద, నీకు కనబడుచున్నది అంతయు నాది, ఈ నా కుమార్తెలనైనను వీరు కనిన కుమారులనైనను నేడు నేనేమి చేయగలను? [44]కావున నేనును నీవును నిబంధన చేసికొందము రమ్ము, అది నాకును నీకును మధ్య సాక్షిగా ఉండునని యాకోబుతో ఉత్తరమియ్యగా [45]యాకోబు ఒక రాయి తీసికొని దానిని స్తంభముగా నిలువబెట్టెను. [46]మరియు యాకోబు- రాళ్లు కూర్చుడని తన బంధువులతో చెప్పెను. వారు రాళ్లు తెచ్చి కుప్ప వేసిరి; అక్కడ వారు ఆ కుప్పయొద్దభోజనము చేసిరి. [47]లాబాను దానికి యగర్ శాహదూతా అను పేరుపెట్టెను. అయితే యాకోబు దానికి గలేదు అను పేరు పెట్టెను. [48]లాబాను- నేడు ఈ కుప్ప నాకును నీకును మధ్య సాక్షిగా ఉండునని చెప్పెను. కాబట్టి దానికి గలేదను పేరుపెట్టెను. మరియు మనము ఒకరికొకరము దూరముగా నుండగా యెహోవా నాకును నీకును మధ్య జరుగునది కనిపెట్టునని చెప్పెను గనుక దానికి మిస్పా అను పేరు పెట్టబడెను. [49-50]అంతట లాబాను-నీవు నా కుమార్తెలను బాధ పెట్టినను, నా కుమార్తెలను గాక యితర స్త్రీలను పెండ్లిచేసికొనినను, చూడుము, మనయొద్ద ఎవరును లేరు గదా, నాకును నీకును దేవుడే సాక్షి అని చెప్పెను. [51]మరియు లాబాను-నీకును నీకును మధ్య నేను నిలిపిన యీ స్తంభమును చూడుము ఈ కుప్ప చూడుము. [52]హానిచేయవలెనని నేను ఈ కుప్ప దాటి నీ యొద్దకు రాకను, నీవు ఈ కుప్పను ఈ స్తంభమును దాటి నా యొద్దకు రాకను ఉండుటకు ఈ కుప్ప సాక్షి యీ స్తంభము సాక్షి. [53]అబ్రాహాము దేవుడు నాహోరు**

**దేవుడు వారి తండ్రి దేవుడు మన మధ్య న్యాయము తీర్చునని చెప్పెను. అప్పుడు యాకోబు తన తండ్రియైన ఇస్సాకు భయపడి దేవునితోడని ప్రమాణము చేసెను. 54యాకోబు ఆ కొండమీద బలి యర్పించి భోజనము చేయుటకు తన బంధువులను పిలువగా వారు భోజనము చేసి కొండమీద ఆ రాత్రి వెళ్లబుచ్చిరి. 55తెల్లవారినప్పుడు లాబాను లేచి తన కుమారులను తన కుమార్తెలను ముద్దు పెట్టుకొని వారిని దీవించి బయలుదేరి తన ఊరికి వెళ్లిపోయెను.**

**వచనము 43.** ఆస్తితో తన అనియంత్రణ భావము లాబానును చుట్టివేసెను. యాకోబుతో తన స్పందన ఆడంబరముగాను మరియు అసత్యముగాను ఉండెను. చట్టపరంగా, **కుమార్తెలు, పిల్లలు, మందలు** మరియు తన వద్దనున్న వ్యక్తిగత వస్తువులు **అన్నీ** అతనకి చెందినవని చెప్పుకోడానికి ఎటువంటి ఆధారము లేదు. ఈ భార్యలను మరియు ఆస్తిని పొందుకోడానికి యాకోబు లాబాను వద్ద ఇరవై యేండ్లు పనిచేసెను; కాబట్టి ఇప్పుడు, తన వారియెదుట లాబాను ద్వేషపూరిత మరియు అబద్ధాల వ్యక్తిగా చూపించుకుంటున్నాడు.

అయినా గానీ, లాబాను యొక్క అలంకారిక ప్రశ్న ఓటమిని అంగీకరిస్తుంది: **ఈ నా కుమార్తెలనైనను వీరు కనిన కుమారులనైనను నేడు నేనేమి చేయగలను?** לְ (*le*) అను విభక్తి "కు" లేదా "కోసం" అని అనువదించబడినప్పటికీ, "గురించి" అని కూడా చెప్పవచ్చు. ఈ ప్రశ్నలో అనేక ఇతర వెర్షన్లలో "గురించి" అని ఉంటుంది (NIV; NRSV; NLT; NJPSV; JB; NJB; NEB; REB). ఉదాహరణకు, "ఈ నా కుమార్తెల *గురించి* యైనను వీరు కనిన కుమారుల గురించి యైనను నేడు నేనేమి చేయగలను?" అని NIV చెప్తుంది (ఉద్ఘాటన చేర్చబడింది). దేవుడు ఈ విషయంలో జోక్యం చేసికొనుట ద్వారా (31:24, 42), లాబాను ఏవైనను తనవని చెప్పుకొనుటకు శక్తి లేదు (CEV; NCV చూడండి).

**వచనము 44.** తనకు మిగిలిన గౌరవమును కాపాడుకొనుటకు, వారిద్దరి **మధ్య సాక్షిగా ఉండుటకు నిబంధన చేసికొందము రమ్ము** అని చెప్పెను. ఇలా చేయుట ద్వారా, తన తప్పుడు ఆరోపణల నుండి యాకోబును నిర్దోషిగా ఎంచెను.

**వచనము 45.** అక్కడ ప్రవేశపెట్టిన రుజువు తనను విముక్తి పరిచిందని మరియు లాబాను యొక్క అహంపై బలమైన దెబ్బ కొట్టెనని **యాకోబుకు** తెలుసు; అయినను, తన విజయమును గూర్చి అతడు అతిశయపడలేదు. కొన్ని సంవత్సరముల క్రిందట బేతేలు వద్ద చేసిన విధముగా (28:18) **యాకోబు ఒక రాయి తీసికొని దానిని స్తంభముగా నిలువబెట్టెను.**

**వచనము 46.** లాబాను గతంలో పలు మౌఖిక నిబంధనలను ఉల్లంఘించాడు కాబట్టి, సందేహమేమీ లేకుండా యాకోబు అనేక సాక్ష్యుల యెదుట చేయవలసిన నిబంధన ఒప్పంద భద్రతను ఆశించాడు. అతను **తన బంధువులతో రాళ్లు కూర్చి** వాటన్నిటిని **కుప్ప** వేయుమని చెప్పె(גַּל, *gal*, "ఒక దిబ్బ"), **కుప్పయొద్ద** నిబంధన **భోజనము చేసిరి** (26:30 చూడండి). భోజనంలో పాల్గొన్న వారు అతని

మామయ్య మరియు అతని వంశంవారు, ఎందుకంటే లాబాను రాళ్ల యొక్క ప్రాముఖ్యతను వివరించాడు. ఈ స్మారక వివరణ 54 వరకు కొనసాగుతుంది.

**వచనములు 47–50. లాబాను** ఆ కుప్పను **యగర్ శాహదూతా** అని పిలచెను, ఇది అరమియా వ్యక్తీకరణ మరియు "సాక్షుల సమూహము"[14] అని దీనికి అర్థం. **యాకోబు దానికి గలేదు అను పేరు పెట్టెను,** దీనికి హెబ్రీలో కూడా అదే అర్థం.[15] హారానులో ఇరవై యేండ్లు నివసించి, పితరుడు ద్విభాషాధికారిగా మారెను కాబట్టి అతడు రాళ్లకు సమానమైన పేర్లను ఇచ్చెను. అప్పుడు **లాబాను, నేడు ఈ కుప్ప నాకును నీకును మధ్య సాక్షిగా ఉండునని చెప్పెను.** ఈ కారణాన, ఇది **గలేదు** ("సాక్షి సమూహము") మరియు **మిస్పా** ("గడియారపు స్తంబము") అని పిలువబడెను. తరువాత పేరు "కనిపెట్టు" అనునది లాబాను వాడిన తరువాత ప్రకటన యొక్క పదజాలం: **మరియు మనము ఒకరికొకరము దూరముగా నుండగా యెహోవా నాకును నీకును మధ్య జరుగునది కనిపెట్టునని చెప్పెను.**

ఈ సమయంలో, తన అల్లుడు (తన) **కుమార్తెలను బాధ పెట్టునని** లాబాను తన భయమును తెలియపరచెను. హెబ్రీ పదమైన "బాధ" עָנָה (*'anah*), 16:6లో హాగరు పట్ల శారా యొక్క కఠిన స్వభావమును గూర్చి వాడిన పదమే. ఇది మానసిక మరియు శారీరక వేధింపులను రెండింటిని సూచిస్తుంది. తన కుమార్తెలతో పాటు **ఇతర భార్యలను కూడా తీసుకుంటాడని** లాబాను ఆందోళన చెందాడు. ఇది యాకోబు కుటుంబంలో లేయా మరియు రాహేలు యొక్క స్థితిని తక్కువ చేయవచ్చు. క్రొత్త భార్యలు పిల్లలను కనినట్లయితే, లాబాను యొక్క మనువళ్ల వారసత్వం తగ్గుతుంది; యాకోబు యొక్క సంపద మరింత వాటాలుగా విభజించబడుతుంది.

తన హెచ్చరిక మాటల ద్వారా, లాబాను తన మోసపూరితమైన మరియు యోగ్యతలేని ప్రవర్తనను తన అల్లుడిపై వేసెను. నమోదు చేయబడిన దాని ప్రకారంగా, తన చిన్న కుమార్తెయైన రాహేలు యొక్క వివాహంలో రాహేలుకు బదులు లేయాని ఇచ్చి బాధపెట్టింది అతనే. యాకోబు అనేక సంవత్సరములు నమ్మకమైన దాసుడుగా ఉన్ననూ లాబాను యాకోబును అనేక మార్లు మోసం చేసి మరియు బాధపెట్టెను. ఇంత జరిగినప్పటికీ, తన వలెనే యాకోబు ఒక మోసగాడుగా ఉన్నాడని లాబాను అతనిని నిందించెను. మరియు యాకోబును కనిపెట్టి మరియు నిబంధనను విచ్ఛిన్నం చేయకుండా **సాక్షిగా** ఉండుటకు **దేవుడ్ని** పిలచినప్పుడు ఆ పిలుపులో నున్న వ్యంగ్యమును గూర్చి తెలియనివాడుగా నున్నాడు.

**వచనములు 51, 52.** సంవత్సరాల తరబడి ఎలాంటి మార్పు లేకుండా, అతను మరియు **యాకోబు** ఒకరు మరొకరికి **హాని** చేయకుండా దాటకుండా ఉండుటకు సాక్షిగా నిలువబెట్టిన స్తంభమును మరియు కుప్పను కట్టిన ఘనతను కూడా **లాబాను** తీసుకున్నాడు. స్తంభమును మరియు కుప్పను నిలువబెట్టుటకు లాబాను సహాయపడి యుండవచ్చును, కానీ నా అల్లుడి భార్యలు, పిల్లలు,

మరియు మందలు నావే అని చెప్పిన విధంగా అతని ప్రకటన అవి తనవే అని తెలియజేస్తుంది (31:43). లాబాను ఈ విషయంలో తప్పు; కానీ యాకోబును ఇంకనూ నమ్మలేదు గనుక తనతో సమాధానపరచే ఒక ఒడంబడికను చేసుకుందామనుకున్నాడు.

**వచనము 53.** రాళ్ల యొక్క కారణం నిర్ధారించుటకు, లాబాను **అబ్రాహాము దేవుడు నాహోరు దేవుడు వారి తండ్రి దేవుడి** నామము పై ప్రమాణము చేసెను. ఈ మూడు పద బంధాలు అబ్రాహాము (యాకోబు తాత), నాహోరు (లాబాను తాత) మరియు తెరహు (వారి ముత్తాత) ఆరాధించిన ఒకే దేవుడ్ని సూచిస్తాయి.[16] ఈ విషయంలో, వాక్యములో పదే పదే చెప్పబడిన "దేవుడు" (אֱלֹהֵי, *'Elohey*) అను పదము ఘనత యొక్క బహువచనం అని అర్థమౌతుంది.

గృహ దేవతలను గురించిన కథనము లాబాను ఒక అన్యదేవతారాధికుడు అని సూచిస్తుంది (31:19, 30), తన ప్రమాణమునకు సరియైన అర్థం "అబ్రాహాము దేవుడు మరియు నాహోరు దేవుడు" (NAB; NJB; NJPSV) తద్వారా ఆయన మనస్సులో రెండు దేవుళ్ల భావన ఉందని తెలుస్తుంది. ఈ ఇద్దరు దేవుళ్లను వారి మధ్య **న్యాయం** (హెబ్రీలో బహువచన క్రియ) తీర్చేవారిగా ఉండుటకు పిలచెను అన్నదానిలో స్పష్టంగా విశదపరచబడుతుంది. బహుశా దీనిని విరుద్ధంగా, **యాకోబు తన తండ్రియైన ఇస్సాకు భయపడి దేవునితోడని ప్రమాణము చేసెను,** లేదా "అబ్రాహాము దేవునితో"[17] కలసిన ఇస్సాకు యొక్క "అద్భుతమైన వాడు" (31:42 చూడండి).

**వచనము 54.** నిబంధన ప్రమాణాల తరువాత, **యాకోబు బలి యర్పించి** మరియు **తన బంధువులనందరినీ భోజనములో** పాలుపొందుటకు పిలచెను (26:30, 31; నిర్గమకాండము 24:5-11 చూడండి). విమర్శకులు ఇక్కడ ఒక సమస్యను చూపించారు. ఎందుకంటే, వచనము 46 రాళ్ల కుప్ప వద్ద ముందుగా ఒక భోజనమును సూచిస్తుంది మరియు వచనము 54 యాకోబు బలి యర్పించిన తరువాత భోజనమును సూచిస్తుంది. అయితే, వాస్తవ సమస్య ఎటువంటిది లేదు. దీర్ఘకాలిక నిబంధన వేడుక భాగంగా రెండు భోజనాలు ఉండియుండ వచ్చును. ఇంకొక అవకాశం ఏమిటంటే, ఈ రెండు సూచనలు ఒకే సంఘటనను సూచించవచ్చు. వచనము 46లో ఉన్న నిబంధన భోజనం వచనము 54లో నిజముగా జరగబోయే భోజనమునును గూర్చి చెప్పియుండవచ్చును.

ఈ కార్యక్రమము లాబాను మరియు యాకోబు చేసిన దాడిరాహిత్య నిబంధన ఒడంబడికలను నిర్ధారించింది. **వారు భోజనము చేసి ఆ రాత్రి కొండమీద వెళ్లబుచ్చక** మునుపు బలి యర్పణ భోజనమును పంచుకొనిరి. ఈ 31:25లో వారు వేరు వేరుగా వేసుకున్న గుడారాలకు ఈ ఐక్యత విరుద్ధంగా నిలువబడుతుంది.

**వచనము 55.** గుండె గాయాలు రాత్రికి రాత్రే నయం కాలేవు; కానీ, యాకోబు మరియు లాబాను మరియు వారి బంధువుల మధ్యలో కొనసాగుతున్న చెడు భావాలకు సమాధానం సాధించబడింది. యాకోబు మరియు లాబాను యొక్క

నిబంధన ద్వారా వారి మధ్యనున్న కోపము మరియు శక్తివంతమైన హింసాత్మకము ముగిసింది. తద్వారా ఒకరి పట్ల మరొకరికి, ఆస్తి పట్ల, మరియు భవిష్యత్ లోని రాజ్యము పట్ల గౌరవం కలిగింది. అందుచేత, **తెల్లవారినప్పుడు** రెండు సమూహాలు కనీసం బాహాటంగా స్నేహపూర్వకంగా వెళ్లిపోయారు. **లాబాను లేచి తన కుమారులను** (మనుమళ్లను) **తన కుమార్తెలను ముద్దు పెట్టుకొని వారిని దీవించెను.** అయిననూ, ఇరవై సంవత్సరాల క్రిందట హారానులో మొదట ప్రవేశించినప్పుడు లాబాను యాకోబును ముద్దుతో ఆహ్వానించెను (29:13), ఈ సందర్భంలో తన అల్లుడి పట్ల ఆప్యాయతను ప్రదర్శించనట్లుగా కనిపిస్తుంది. ఈ వ్యవహారమంతా వృద్ధ మనిషి యొక్క అహంకారమును తీవ్రమైన దెబ్బ తీసింది, ఎందుకంటే తన బంధువుల ఎదుట యాకోబు తనను ఒక అబద్ధికుడు మరియు మోసగాడుగా బహిర్గతం చేసాడు. యాకోబు కుటుంబము కనాను వైపు వెళ్లుచుండగా, తృప్తిలేని లాబాను **బయలుదేరి తన ఊరికి వెళ్లిపోయెను.**

## అన్వయము

### యాకోబు తిరుగు ప్రయాణంలో దేవుని సహాయం (అధ్యాయము 31)

*యాకోబు జీవితంలో దేవుని యొక్క దైవకృతమైన సహాయము, అదేవిధముగా అతని ప్రత్యక్ష ఆజ్ఞ కనానుకు తిరుగు ప్రయాణంను ప్రారంభించుటకు దోహదపడింది.* జంతువులు గర్భిణులు అవుతాయని యాకోబు చెప్పిన అశాస్త్రీయ పద్ధతిని దేవుడు దీవించి గొప్ప విజయం తెచ్చెను (30:37-43). తన మందలు ఎక్కువవడం మరియు లాబాను జంతువులు తగ్గడం యాకోబు పట్ల లాబాను కుమారుల యొక్క వైఖరిలో మార్పుకు కారణమైనది. వారు అతని శ్రేయస్సును బట్టి అసూయపడ్డారు, మరియు తమ తండ్రి యొక్క ఆస్తులను తీసుకొనడానికి మోసపూరితమైన పద్ధతిని ఉపయోగించి భవిష్యత్తులో తమకు రావలసిన ఆస్తిని తక్కువగా చేసాడని భావించారు. తన పట్ల లాబాను వైఖరిలో కూడా గొప్ప మార్పును చూచినప్పుడు పరిస్థితి చాలా విషమించిందని యాకోబు గ్రహించాడు (31:1, 2).

యాకోబు హారాను విడచి కనానుకు తిరిగి వచ్చుటకు ఇవన్నీ బహుశా సరిపడిన కారాణాలు; అయితే, అతను ఎక్కువ కాలం వేచియున్నాడేమోనని ఆలోచించియుండవచ్చు. రాహేలు మరియు లేయా లాబాను మనుమళ్లతో పాటు తన తండ్రిని విడచి దూర ప్రదేశమునకు వెళ్లుటకు తిరస్కరించారా? యాకోబు మనస్సులో ఏమి జరిగినప్పటికీ, వివాదము నుండి తప్పించుటకు పితరుడు ఆ ప్రదేశమును విడువవలెనని దేవునికి తెలుసు. అందుచేత, ఆయన జోక్యం చేసుకొని యాకోబుతో ఇలా చెప్పెను, "నీ పితరుల దేశమునకు . . . , నేను నీకు తోడై యుండెదను" (31:3). ఇరవై సంవత్సరాల క్రితం బేతేలు వద్ద దేవుడు

యాకోబుతో చేసిన ప్రాముఖ్యమైన వాగ్దానము కుడా ఇదే (28:15).

వారి కుటుంబము తన పై శత్రుత్వము కలిగియున్నందున కనాను తిరిగి వెళ్లవలెనని దేవుడు ఇచ్చిన హెచ్చరికను గూర్చి యాకోబు తన భార్యలను సంప్రదించెను. ఇరవై సంవత్సరాలు వారి తండ్రి యొద్ద నమ్మకంగా ఏవిధముగా పనిచేసాడో, అయినను వేతనాల విషయంలో అనేకమార్లు మోసపోయాడో వారికి గుర్తు చేసెను. ఫలితములు ఆయనకు అనుకూలముగా లేనప్పుడు లాబాను తన ఒప్పందమును అఘోరంగా అతిక్రమించెనను వాస్తవమును ఉద్ఘాటించెను. ఈ విధమైన ధోరణి, మేకలు మరియు గొర్రెల గర్భం ధరించిన సమయంలో విశదపరచబడింది: వారి తండ్రి కపటముగా జంతువులను మార్చెను కాబట్టి సాధారణ పరిస్థితుల్లో యాకోబు యొక్క మంద పరిమాణం పెరిగే అవకాశం లేదు. అయితే, దేవుడు ఈ కపటోపాయమును రద్దు చేసి యాకోబు మందను అధికముగా చేసి లాబాను మందను తగ్గించెను (31:3-13).

తన తండ్రి యాకోబును మోసం చేయడం మాత్రమే కాదు గానీ వారిని మరియు వారి స్వాస్థ్యపు పిల్లలను దోచుకుని, వారి “కొనుగోలు ధరను” తీసుకొని “విదేశీయులుగా” వారిని పరిగణించాడు అని రాహేలు మరియు లేయా ఒప్పుకొనెను. “దేవుడు చెప్పిన ప్రకారము చేయుము” అని వారు తమ భర్తను ప్రాధేయపడిరి (31:14-16). అందుచేత, తన భార్యలను, పిల్లలను, మరియు అతని మందను మరియు సంపదను కూడబెట్టి తన మామకు చెప్పకుండా కనానుకు బయలుదేరెను. వారు వెళ్లేముందు, రాహేలు తన భర్తకు తెలియకుండా లాబాను యొక్క గృహదేవతలను దొంగిలెను (31:17-21). తన తండ్రి అవి లేని విషయమును గ్రహించి యాకోబే నేరస్థుడుగా భావించి మరెక్కువ ఆగ్రహించెను.

వేగంగా దిగజారుతున్న ఈ పరిస్థితిలో, పారిపోతున్న పిరికివాడుగా కనిపించినప్పటికీ, విరుద్ధంగా కాకుండా శాంతి మార్గమును చూచుట ద్వారా సరియైన మార్గమును ఎన్నుకొనెను. ఖచ్చితంగా, ఈ పితరుడు కుటుంబంలో నున్న హింసనుండి తప్పించుకోవాలి. ఒక కుటుంబ సభ్యుడు ఘర్షణలో గాయపడిన లేదా చంపబడిన, రాహేలు మరియు లేయా తనతో కూడా కలసి పిల్లలను తీసుకొని కనాను వెళ్లుటకు తిరస్కరించి మరియు ఆయనకు విరుద్ధంగా నిలచేవారు. యాకోబు సరిగా ఉన్ననూ అతని వియ్యంకులు దూషించారు, అతని ఉత్తమమైన కార్యము నిశబ్దంగా విడచి వెళ్లిపోవడమే అని గ్రహించాడు.

తరువాత యేసు తన శిష్యులకు నేర్పి ప్రదర్శించమని చెప్పిన వైఖరి: “సమాధానపరచువారు ధన్యులు”; “. . . దుష్టుని ఎదురింపకుడి; నిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడ త్రిప్పుము” (మత్తయి 5:9, 39). లాబాను భౌతికంగా యాకోబును బాధించలేదు కానీ, తన మామ వద్ద ఉన్నంతకాలము పితరుడు మానసిక హింసను అనుభవించాడు. అయితే, ఇప్పుడు సంక్షోబం అతని పై ఉన్నది, యాకోబు “కీడుకు ప్రతికీడు” చేయవద్దని అనుకొనెను (రోమా 12:17); బదులుగా, వీలైనంత త్వరగా సమాధానంతో వదలి

వెళ్లుదమని నిర్ణయించుకొనెను. హారానులో గడిపిన ఇరవై సంవత్సరాలు ఎంత కష్టమైననూ అవి వృథాగా పోలేదు అని యాకోబు గ్రహించి యుండవచ్చును. కనాను దేశములో తన కుటుంబం కొరకు అందించడానికి దేవుడు అతనిని పెద్ద కుటుంబముతో, గొర్రెల మందతో మరియు సంపదతో దీవించెను. బహుశా, లాబాను వద్ద అతను పొందిన కష్టం మరియు దూషణ పితరుని జీవితంలో భక్తి అభివృద్ధిపరచడానికి దేవుని యొక్క ప్రణాళికలో ప్రాముఖ్యమైన భాగము.

*దేవుని యొక్క అదృశ్య హస్తము పనిని కొనసాగించెను, యాకోబును లాబాను యొక్క తప్పుడు ఆరోపణలు మరియు కోపం నుండి రక్షించెను.* లాబాను మరియు అతని బంధువులు అనేక దినములు యాకోబు యొక్క బలగమును అనుసరించెను. ఈ సమయంలో, లాబానుకు దేవుడు ప్రత్యక్షమాయెను. "నీవు యాకోబుతో మంచి గాని చెడ్డగాని పలుకకుము జాగ్రత్త సుమీ" అని హెచ్చరించెను (31:24). సారాంశము, యాకోబు తన భార్యలతో, పిల్లలతో, కాపరులతో, మరియు జంతువులతో కనాను తిరిగి వెళ్లాలని తనకున్న ఆశ విషయంలో జోక్యం చేసుకోకుండా దేవుడు లాబానును తప్పించెను. అయితే, వారికి సరియైన వీడ్కోలు ఇవ్వనీయకుండా తన కుమారులను మరియు మనవళ్లను "కత్తి బంధీల వలె" దొంగిలించాడని లాబాను యాకోబుపై మండిపడి తప్పుడు ఆరోపణలను చేసెను. అతను వివరించిన వీడ్కోలు బహుశా లేనందువలన, తరువాత ప్రకటన హాస్యాస్పదమైనది; కానీ తన గృహదేవతలను దొంగిలించాడని తన అల్లుడిని వ్యతిరేకించి నిందించాడు. అప్పుడు యాకోబుకు హాని కలిగించగలిగిన అధికారం తనకు ఉన్నదని అతనిని బెదిరించాడు, కానీ అటువంటి పనికి పూనుకొనుట నుండి దేవుడు అతనిని తప్పించెను (31:25-30).

ఈ ఆరోపణలకు యాకోబు యొక్క స్పందన ఏమిటంటే లాబాను అతని భార్యలను, పిల్లలను తన వద్ద నుండి బలవంతంగా తీసుకుంటాడని బయపడ్డాడు. కనబడని దేవతల విషయంలో అతను తన యొక్క నిర్దోషత్వమును తెలియపరచెను. అతని నిరపరాధిత్వం ఒత్తి చెప్పడానికి, అతను ఇలా చెప్పెను, తన సమూహములో నున్న ఎవరైనా వాటిని తీసుకున్న యెడల నిశ్చయముగా వారు చచ్చెదరు. ఈ ఆతుర ప్రకటన తన ప్రియమైన రాహేలు మరణించుటకు కారణమైనది. అయితే, లాబాను గుడారములలో నున్న సామానులలో వెతకటం వ్యర్థమైంది. తన తండ్రి యెదుట లేవకుండా నేను కడగానున్నాను గనుక లేవలెను అని చెప్పినప్పుడు, తన తండ్రి ఆమె మనవిని విని తను కూర్చుని ఉన్న సామగ్రిని వెతకలేదు. అందుచేత, దొంగిలించబడిన వాటి కొరకు పడిన ప్రయాస వలన ఉపయోగం లేకపోయెను. యాకోబు సంపదలో తన గృహ దేవతలను లేదా ఇంకా ఏవైనా దొంగిలించబడిన వస్తువులను కనుగొనకపోవుట చేత అతను చిరాకు పడి విసుగు నొందెను. తన మామ చేసిన తప్పుడు ఆరోపణలకు యాకోబు కోపపడెను (31:31-35).

లాబాను పోయిన దేవతల కొరకు వెతకుట యొక్క ఉపాఖ్యానమంత

అఘోరమైనది మరియు అనుచితమైనది. నిజమైన దేవతలు కోల్పోరు మరియు దొంగిలించబడరు. ఈ దేవతల యొక్క దౌర్బల్యం ఏమిటంటే వారికి జీవం లేదు మరియు ఉనికి లేదు. బైబిల్ అంశమైన పోగొట్టుకొనుట ఈ సంఘటనకు భిన్నంగా ఉంటుంది: పోయేది ప్రజలు, దేవతలు కాదు. గొర్రెలు తమ ఇష్ట ప్రకారముగా మరియు నిర్లక్ష్యంగా కాపరి నుండి దూరముగా వెళ్లినట్లు, ప్రజలు దేవుని ప్రసన్నతన విడిచిపెడతారు. నశించిపోతున్న వారి కొరకు వెతుకుతున్న మంచి కాపరి (పాత నిబంధన గ్రంథంలో దేవుడు మరియు క్రొత్త నిబంధన గ్రంథంలో క్రీస్తు)కి జ్ఞానం మరియు వారిని కనుగొని పునరుద్ధరించే సామర్థ్యం ఉన్నవి (49:22-25; కీర్తనలు 23:1-6; 40:9-16; లూకా 15:3-7; యోహాను 10:10-18).

లాబాను యొక్క ప్రతిమలను తీసుకొనుటలో తన ప్రవర్తనను చులకనగా తీసుకోకూడదు, ఆమె చర్యలు క్షమించరాదు. లాబాను తనకు మరియు లేయాకు ఎంత అన్యాయంగా ఉన్నప్పటికి, మరియు ఈ విగ్రహాలు నిరర్థకమైనప్పటికినీ, తన తండ్రి యొక్క గృహ దేవతలను దొంగిలించడం తీవ్రమైన నేరం. ఆమె మోసం అతనికి గొప్ప నష్టం కలిగించింది. తన యొక్క భౌతిక స్థితిని వర్ణించుటలో నమ్మకంగా ఉన్నప్పటికీ, తన తండ్రికి చెందిన దానిని తీసుకొని మరియు వాటి గురించి అబద్ధం చెప్పడం తప్పు. "రెండు తప్పులు ఒప్పును చేస్తవి" అని దేవుని ప్రజలు ఎప్పుడూ కూడ వాదించకూడదు.

చివరగా, యాకోబు లాబానుకు వ్యతిరేకంగా ఆగ్రహమును వ్యక్తపరచెను. తన వద్ద ఇరవై యేండ్లు అనవసరముగా దూషించబడిన దానికి వివరణను కోరెను. తన మామ యొక్క తప్పుడు ఆరోపణలను సవాలు చేసి మరియు వాటికి కారణమును ప్రచురపరచమని ఆజ్ఞాపించెను. లాబానుకు ప్రతి బాధ్యతను నెరవేర్చడానికి తాను సూక్ష్మబుద్ధిని ఉపయోగించానని యాకోబు చెప్పెను. అనేకమార్లు, జంతువు మరణించినప్పుడు తన తప్పు కాదనప్పటికినీ, బాధ్యత నుండి తప్పించుకున్నాడని లాబాను ద్వారా వచ్చే తప్పుడు ఆరోపణల కంటే, అతను స్వయంగా బాధను ఎన్నుకున్నాడు. నమ్మకముగా అన్ని సంవత్సరములు సేవ చేస్తే తన మామ పొగడడానికి బదులు మోసం చేసి "పది సార్లు" తన జీతమును మార్చెను. యాకోబు ఈ విధముగా చెప్పెను, ఒకవేళ దేవుడు ప్రత్యక్షమవ్వని యెడల తన మామ తనను వట్టి చేతులతో పంపించేవాడు. "దేవుడు నా ప్రయాసమును నా చేతుల కష్టమును చూచి, పోయిన రాత్రి నిన్ను గద్దించెనని" చెప్పెను (31:36-42).

ఒక ప్రక్కనుండి ఆలోచన చేస్తే, లాబాను చేత యాకోబు పడిన కష్టములు న్యాయంగానే ఉన్నవి. ఎందుకంటే, అతడు తన అన్నను మరియు తండ్రిని మోసం చేసాడు. ఈ సంఘటనలో దేవుని యొక్క హస్తము తరచుగా ఉన్నది. "విశ్వాసఘాతకుల మార్గము కష్టము" అని యాకోబు నేర్చుకొనవలెను (సామెతలు 13:15; KJV). బహుశా, పితరుడిని ఈ తిట్లను భరించుటకు

అనుమతించుట ద్వారా, దేవుడు క్రమంగా అతనిలో మంచి గుణమును నిర్మిస్తున్నాడు మరియు యేసు తరువాత చెప్పే దానిని గూర్చి నేర్పుతున్నాడు: "మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడం" ప్రాముఖ్యం (మత్తయి 7:12). కనానులో యాకోబు చేసిన ప్రాథమిక పాపం తనను ప్రపంచానికి కేంద్రంగా చేసికొని మరియు తన మార్గములోకి వచ్చిన ఎవరినైనా కాళ్లతో త్రొక్కడం-తండ్రైనా లేదా సహోదరుడైన సరే. ఇప్పుడు పరిస్థితి మారింది. హారానులో లాబాను అతనిని ఉపయోగించుకున్న ఇరవై యేండ్ల తరువాత, కుటుంబ సభ్యుల చేత పడే బాధ ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా తెలిసింది. వాస్తవానికి, లాబానును తిరిగి కొట్టుటకు అతడు సాహసం చేయలేదు, చేసినయెడల అతను సమస్తము కోల్పోయి ఉండేవాడు.

*యాకోబు వలె, దేవుడు రక్షణలో ఉండేవారు ప్రతీకారం కాకుండా శాంతియుతమైన సహజీవనమును కోరుకుంటారు.* లాబానుకు స్వప్నమందు దేవుడు హెచ్చరించుట, దొంగిలించబడిన వాటిని తన అల్లుడి యొక్క సామగ్రిలో కనుగొనలేకపోవుట, మరియు యాకోబు అనుకూలంగా మాటలాడుట ఇవన్నీ లాబాను ఓడిపోయిన వ్యక్తిగా అతనికి స్పష్టమైనది. ఎల్లప్పుడూ మోసగాడు, తానే ఎల్లప్పుడు మోసమునకు గురైయ్యానని చెప్పుటకు ప్రయత్నించాడు. యాకోబుపై తప్పు ఆరోపణలను వేశానని ఒప్పుకోకుండా, తన కుమార్తెలు, వారి కుమారులు మరియు మందలన్నీ అతనివేనని చెప్పాడు. సమాధానం ఏర్పరచేవాడిగా అగుపడాలనుకొని, వారి సంబంధుల మధ్య సాక్షిగా ఉండుటకు తనకు మరియు యాకోబుకు మధ్య ఒక సమాధాన నిబంధన చేసుకోవాలని హెచ్చరించాడు (31:43, 44).

యాకోబు ఈ నిబంధనకు ఒప్పుకొని, వారిద్దరి బంధువులకు మధ్య సమాధాన సంబంధం ఉండుటకు ఆయన ఒక రాయిని నిలువబెట్టెను మిగతావారు కుప్ప వేయుటకు రాళ్లను పోగుచేసెను. తన అల్లుడు విశ్వాసయోగ్యుడు కానట్లు, అతను తన కుమార్తెలను కష్ట పెట్టి నిబంధనను కొట్టి వేస్తాడని లాబాను ఒప్పందాన్ని మాట్లాడెను. రెండు సమూహాల మధ్య కలిగిన బేధమునకు బాధ్యతను అతడు అంగీకరించలేదు. యాకోబును నియంత్రణ కావలసిన ఒక నేరస్థుడుగా అతను చూసెను. ఈ రాళ్ల పోగు ఒక సాక్షి స్తంభముగా లేదా రెండు వర్గాలు శాశ్వతంగా వేరుగా ఉండుటకు వారి మధ్య సరిహద్దుగా ఉంటుటకు నిలువబెట్టెను (31:45-52).

సమీప తూర్పు సంప్రదాయమునకు అనుగుణంగా లాబాను ప్రజలు మరియు యాకోబు ప్రజలు కలసి భోజనము చేసి మరియు వారిని కట్టుటకు ప్రమాణాల ద్వారా ఒప్పందం చేసుకున్నారు (26:26-33 చూడండి). భోజనము తరువాత, ఆ పర్వతం మీద ఆ రాత్రి గడిపెను. మర్నాడు ఉదయం, లాబాను తన కుమార్తెలను మరియు మనువళ్లను ముద్దు పెట్టుకొనెను; మరియు వారిని దీవించిన తరువాత,

అతను మరియు తన సమూహము హారానుకు వెళ్లిపోయెను. నిష్క్రమణ కథనంలో యాకోబు పేరు పేర్కొనలేదు కాబట్టి లాబాను తన అల్లుడిని మరలా చూడాలనుకోలేదు మరియు వారిద్దరి మధ్య నిజమైన సమాధానం కలగలేదని అనిపిస్తుంది. లాబాను యొక్క మూర్ఖమైన అహంకారం మరియు దురాశ హృదయం తన మేనల్లుడి విషయంలో ఎలాంటి తప్పును ఒప్పుకునే వానిగా చేయలేదు; కాబట్టి నిబంధన కార్యక్రమం రెండు వ్యతిరేకుల మధ్య సమాధానపరచే నిబంధనగా కాకుండా దాడిని విరమించు ఒడంబడిక కార్యక్రమముగా ఉంది (31:53-55). లాబాను యాకోబును తీవ్రంగా బాధపెట్టెను, కానీ పితరుడు తన మామకు తగినదానిని అతనికి చెల్లించలేదు.

---

సూచనలు

[1]ఈ విభాగమంతా దేవుని యొక్క రక్షణ మరియు సదుపాయం నొక్కి చెప్పబడినవి (31:3, 5, 7, 9, 13, 16). [2]పేర్కొనబడిన ఒడంబడిక దేవుడు తనకిచ్చే దానిలో "పదియవ భాగం" దేవునికిచ్చుటకు యాకోబు చేసిన వాగ్దానమును గుర్తు చేస్తుంది (28:22). [3]ఈ సమాచారం శకునము ద్వారా నేర్చుకొనెనని లాబాను చెప్పెను (30:27). అతని గృహ దేవతలు ఈ ఉద్దేశము కొరకు ఉపయోగించబడి యుండవచ్చెను (యెహెజ్కేలు 21:21; జెకర్యా 10:2 చూడండి). [4]Theophile J. Meek, trans., "Sale-Adoption," in *Ancient Near Eastern Texts: Relating to the Old Testament*, 3d ed., ed. James B. Pritchard (Princeton, N.J.: Princeton University Press, 1969), 219–20. [5]E. A. Speiser, *Genesis*, The Anchor Bible, vol. 1 (Garden City, N.Y.: Doubleday, 1964), 250. [6]William White, רָדַף, in *TWOT*, 2:834. [7]Bruce K. Waltke, *Genesis: A Commentary* (Grand Rapids, Mich.: Zondervan Publishers, 2001), 428. [8]వచనములు 43 మరియు 55లో ఉన్నట్లుగా, ఇక్కడ హెబ్రీ పదము "కుమారులు" (בֵּן, *ben* నుండి), మరియు ప్రతి సందర్భంలో "కుమారులు" లేదా "పిల్లల"కు బదులుగా "మనుమనవళ్లు" అని దీని అర్థం. రాహేలు మరియు లేయాకు అదనంగా, యాకోబు కనాను ప్రయాణంలో తనతో పాటు లాబాను మనవళ్లు పన్నెండు మందిని తీసుకువెళ్లెను. [9]James B. Pritchard, *The Ancient Near East in Pictures: Relating to the Old Testament*, 2d ed. (Princeton, N.J.: Princeton University Press, 1969), 59 (no. 188). [10]"నా ప్రభువు" అను అభినందన నేడు చాల విచిత్రంగా అనిపిస్తుంది; కానీ ప్రాచీన కాలంలో, అబ్రాహాము పరదేసుడుకు కుడా ఈ విధంగా అభినందించెను (18:2, 3). అదే విధంగా, భార్యలు తమ భర్తలను పిలచే విధంగా (1 పేతురు 3:6) కుమార్తెలు కూడ వారి తండ్రులను ఈ మర్యాద వ్యక్తీకరణతో అభినందన పలికేవారు (31:35). అదనంగా, సమరయ స్త్రీకి యేసు గురించి తెలియక మునుపే, ఆమె అతనిని మర్యాదగా "అయ్యా" అని పిలచెను (యోహాను 4:11). గ్రీకు పదము κύριος (*kurios*), సందర్భానుసారముగా "ప్రభువు" అని అర్థం.

[11]ఒకవేళ రాహేలు నిజం చెప్పునట్లయితే, అప్పుడు విగ్రహాలతో పాటు ఆమె కూర్చున్న స్థలము కూడ అశుద్ధంగా చూడబడతాయి (లేవీయకాండము 15:20). [12]John E. Hartley, *Genesis*, New International Biblical Commentary (Peabody, Mass.:

Hendrickson Publishers, 2000), 276. [13]గొర్రెలు చనిపోవుటకు దేవుడు కారణమని భావించినా లేక అడవి మృగాల చేత గొర్రెలు చంపబడినా ఇది నిజం. (*The Code of Hammurabi* 266.) కాపరి మిగిలిన గొర్రె పదార్థములను సాక్ష్యముగా యజమానుని యొద్దకు తేవలెను (నిర్గమకాండము 22:10, 13; ఆమోసు 3:12). [14]పాత నిబంధన యొక్క అరమియా భాగాలలో ఆదికాండము 31:47; యిర్మీయా 10:11; దానియేలు 2:4b-7:28; ఎజ్రా 4:8-6:18; 7:12-26) ఇమిడి యున్నవి. అరాము ప్రజల నుండి ఆ భాష పేరు తీసుకొనబడింది (లాబాను నివసించిన ప్రదేశము). క్రీ.పూ ఎనిమిదవ శతాబ్దంనాటికి, వ్యాపారులు మరియు దౌత్యవేత్తలు ఉపయోగించబడే అరమియా భాష అంతర్జాతీయ భాషగా మారింది (2 రాజులు 18:26). [15]"గలీదు" అను పేరు "గిలాదు"ను పోలియున్నది, ఇది లాబాను మరియు యాకోబు నిలిచి నిబంధన చేసుకున్న ప్రదేశము (31:23, 25). [16]హెబ్రీ వాక్యము యొక్క ఈ అర్థము అనేక ఇతర వర్షన్లలో కనిపిస్తుంది (KJV; NKJV; ASV; RSV; NRSV; NIV; ESV; see NEB; REB; TEV; NCV; NLT). [17]Waltke, 434.